


# వార్త మిర్రర్


తెలుగు దినపత్రిక

శనివారం,
ఫిబ్రవరి 24, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-

## రోడ్డు ప్రమాదంలో ఎమ్మెల్యే లాస్య నందిత దుర్మరణం

### ఓఆర్ఆర్‌పై పటాన్‌చెరు సమీపంలో దుర్ఘటన



- భారీ వాహనాన్ని వెనుక నుంచి ఢీకొట్టి రెయిలింగ్‌ను గుద్దుకున్న కారు
- తీవ్రగాయాలు.. ఘటనా స్థలంలోనే మృతి
- కారు నడుపుతున్న పీఏ ఆకాష్కు తీవ్ర గాయాలు
- ప్రమాదానికి కొన్ని గంటల ముందు దర్గాలో మొక్కులు చెల్లించుకున్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే
- గాంధీ ఆసుపత్రిలో పోస్టుమార్టం..
- అధికార లాంఛనాలతో అంత్యక్రియలు
- నివాళులర్పించిన సీఎం రేవంత్, కేసీఆర్

దివంగత రాజకీయ నేత జి. సాయన్న కుమార్తె, బీఆర్ఎస్ సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే జి. లాస్య నందిత (37) శుక్రవారం తెల్లవారుజామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మరణించారు. సంగారెడ్డి అదనపు ఎస్పీ సంజీవరావు తెలిపిన వివరాల ప్రకారం... సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఔటర్ రింగ్‌రోడ్డుపై రామేశ్వరం బండ సమీపంలో ఆమె ప్రయాణిస్తున్న కారు ఓ గుర్తుతెలియని భారీ వాహనాన్ని వెనుక నుంచి ఢీకొని అప్పై నియంత్రణ కోల్పోయి

(మిగతా 2వ పేజీలో)




### భువనగిరి లోక్ సభ బిఆర్ఎస్ అభ్యర్థిగా

## పైళ్లనా? గాదరి కిషోరా?

- ఇరువురు పేర్లను పరిశీలిస్తున్న బిఆర్ఎస్ నాయకత్వం
- ప్రత్యర్థి అభ్యర్థులను బట్టి, సామాజిక సమీకరణాల ఆధారంగా అభ్యర్థిని ఖరారు చేసే ఛాన్స్

2లో

గాదరి కిషోర్ అయితే... జనరల్ స్థానంలో ఎస్సీకి ఛాన్స్ ఇచ్చామని చెప్పుకునే అవకాశం

విద్యార్థి ఉద్యమ నాయకుడిగా గాదరి కిషోర్ కు నియోజకవర్గ వ్యాప్తంగా మాస్ ఫాలోయింగ్... మంచి వక్తగా గుర్తింపు

"పైళ్ల" ఆర్థిక పరిపుష్టి కలిగిన నాయకుడు




## లిక్కర్ కేసులో కవిత నిందితురాలే..

- తాజాగా సీబీఐ నోటీసులు
- ఢిల్లీ లిక్కర్ కేసులో సంచలన మలుపు

2లో



## మతిలేకే ఆ మాటలు!

- నా వారాణసీ బిడ్డలను తాగుబోతులంటారా?
- కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీపై ప్రధాని మోదీ ధ్వజం

2లో

## ప్రత్యేక ప్రతినిధి పదవికి రాజీనామా



2లో

నాగర్‌కర్నూల్ ఎంపీ సీటుకు బరిలో ఉంటా: మల్లు రవి

లోక్‌సభ టికెట్‌కు పదవి అడ్డురాకూడదనే రాజీనామా




కాంగ్రెస్ వచ్చేది లేదు..

## సచ్చేది లేదు!

- దేశంలో ఆ పార్టీ పనైపోయింది
- ఎన్నికల తర్వాత రాహుల్ విదేశాలకు వెళ్లిపోతారు

2లో

కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి

### ఇష్టపడితే దూరం పెట్టాడని...

## ఓ టీవీ యాంకర్ కిడ్నాప్



ఉప్పల్ (హైదరాబాద్): ఓ యువతి టీవీ యాంకర్‌ను ఇష్టపడింది. అయితే అతను నో చెప్పడంతో కిడ్నాప్‌నకు పథకరచన వేసింది. అది కాస్త ఫెయిల్ కావడంతో కటకటాలపాలైంది. ఉప్పల్ పీఎస్ పరిధిలో ఈ ఘటన చోటుచేసుకుంది. శుక్రవారం దీనికి సంబంధించిన వివరాలు మల్కాజిగిరి ఏసీపీ పురుషోత్తంరెడ్డి విలేకరులకు వెల్లడించారు. మాదాపూర్ అరుణోదయకాలనీకి చెందిన బోగిరెడ్డి త్రిష్ణ ఓ డిజిటల్ మార్కెటింగ్ సంస్థకు సీఈఓ. భారత్ మ్యాట్రిమోని పేరుతో ఇన్‌స్ట్రాగాంలో చైతన్యరెడ్డి త్రిష్ణకు పరిచయమయ్యాడు. అయితే చైతన్యరెడ్డి ఉప్పల్‌కు చెందిన టీవియాంకర్ ప్రణవ్‌సిస్టా ఫొటోను తన ఇన్‌స్ట్రాగామ్ ప్రొఫైల్‌కు వాడుకున్నాడు. ప్రణవ్ ఫొటో చూసి త్రిష్ణ ఇష్టం పెంచుకుంది. వాట్సాప్ ద్వారా మెసేజ్‌లు పంపుతూ దగ్గరైంది. దీనిని అదనుగా భావించిన

(మిగతా 2వ పేజీలో)



## టీడీపీ-జనసేన తొలి జాబితా నేడే

- 65 మంది అభ్యర్థుల ప్రకటన!
- తెలుగుదేశం నుంచి 50-52 మంది
- జనసేన తరపున 15 మంది
- ఉదయం 11.40కి ఉమ్మడిగా విడుదల చేయనున్న బాబు, పవన్
- కుప్పం బరిలో టీడీపీ అధినేత
- భీమవరంలో జనసేనాని పోటీ
- టెక్కలి-అచ్చెన్న, మంగళగిరి-లోకేశ్
- తెనాలి నాదెండ్ల మనోహర్‌కు

2లో




### భువనగిరి లోక్‌సభ బిఆర్ఎస్ అభ్యర్థిగా

# పైళ్లనా? గాదరి కిషోరా?

(వార్త మిర్రర్ ప్రత్యేక ప్రతినిధి)

భువనగిరి లోక్ సభ బీఆర్ఎస్ అభ్యర్థిగా భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ పేర్లను ఆ పార్టీ నాయకత్వం పరిశీలిస్తున్నట్లుగా తెలుస్తోంది. ఇరువురు రెండుసార్లు ఎమ్మెల్యేలుగా ప్రాతినిధ్యం వహించిన వారే. దీంతో ఇద్దరిలో ఎవరి అభ్యర్థిత్వం వైపు పార్టీ నాయకత్వం మొగ్గు చూపుతుందనేది ఆసక్తికరంగా మారింది. ప్రత్యర్థి పార్టీల అభ్యర్థులను బట్టి, సామాజిక సమీకరణాల ఆధారంగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని ప్రకటించే అవకాశాలు ఉన్నాయని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. భువనగిరి లోక్ సభ అభ్యర్థిగా గాదరి కిషోర్ ను బరిలోకి దింపితే, జనరల్ స్థానంలో ఎస్సీ అభ్యర్థికి అవకాశం కల్పించామని ప్రచారం చేసుకునే ఛాన్స్ బిఆర్ఎస్ పార్టీకి దక్కుతుంది. అలాగే విద్యార్థి ఉద్యమ నాయకుడిగా గాదరి కిషోర్ కు నియోజకవర్గ వ్యాప్తంగా మాస్ ఇమేజ్ ఉంది. దాంతోపాటు చక్కటి విషయ పరిజ్ఞానం, ప్రత్యర్థులను ఇరుకున పెట్టే విధంగా మాట్లాడగలిగే నేర్పు ఆయన సొంతం. ప్రస్తుతం పార్టీ అధికారంలో లేకపోవడంతో గాదరి కిషోర్ లాంటి వక్తను , పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటిస్తే పార్టీకి మేలు జరిగే అవకాశాలే ఎక్కువన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఇక పైళ్ల శేఖర్ రెడ్డి విషయానికి వస్తే, ఆర్థికంగా పరిపుష్టి కలిగిన నాయకుడు. భువనగిరి నుంచి రెండుసార్లు ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించిన ఆయనపై పెద్దగా అవినీతి ఆరోపణలు కూడా



లేవు. ఇది ఒక రకంగా ఆయనకు ప్లస్ కానుంది. అదే సమయంలో పైళ్ల శేఖర్ రెడ్డి కేవలం భువనగిరి నియోజకవర్గానికే పరిమితమయ్యారు. దీంతో ఆయన భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ వ్యాప్తంగా కొత్త ముఖంగా కనిపిస్తారనే వాదనలు వినిపిస్తాయి. ప్రస్తుతం పార్టీ అధికారంలో లేకపోవడంతో, లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆశావాహులు ఎవరు కూడా పెద్దగా ముందుకు రావడం లేదు. ఈ తరుణంలో పార్టీ నాయకత్వం పైళ్ల శేఖర్ రెడ్డి, గాదరి కిషోర్ అభ్యర్థి ద్వారా పట్ల మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. ఇరువురిలో ఒకరిని పార్లమెంటు ఎన్నికల బరిలోకి దించాలని యోచిస్తున్నట్లుగా సమాచారం. చూడాలి పార్లమెంటు బరిలో ఇద్దరు మాజీ ఎమ్మెల్యేలలో ఎవరు ఉంటారనేది ఇప్పుడు నియోజకవర్గ వ్యాప్తంగా టిఆర్ఎస్ శ్రేణుల్లో చర్చ జరుగుతోంది.

# రాహుల్ గాంధీ పేరు చెప్పి ఓట్లు అడిగే దమ్ము కాంగ్రెస్ కు ఉందా?

### రాబోయే ఎన్నికల్లో బిజెపికి 400 స్థానాలు ఖాయం

### బిజెపి ఓబీసీ మోర్చా అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్




బాలాపూర్, వార్త మిర్రర్ : రాహుల్ గాంధీ పేరుతో ప్రజలను ఓటు అడిగి దమ్ము కాంగ్రెస్ పార్టీకి ఉందా? అని బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యు డు డాక్టర్ లక్ష్మణ్ ప్రశ్నించారు. భారతీయ జనతా పార్టీ విజ యసంకల్ప బస్సు యాత్ర మీర్పేట్ కార్పొరేషన్ పరిధిలో కొన సాగింది. బీజేపీ స్థానిక అధ్యక్షులు పెండ్యాల నరసింహ ఆధ్వర్యంలో బాలాపూర్ చౌరస్తాలో విజయ సంకల్ప బస్సు యాత్ర సందర్భంగా భారీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ కే లక్ష్మణ్ మాట్లాడుతూ ఈ పది సంవత్సరాల ప్రధాని మోడీ పాలనలో జరిగిన అభివృద్ధి 60 సంవత్సరాల కాంగ్రెస్ పాల నలో జరిగిన అభివృద్ధిపై చర్చకు సిద్ధమా అని అంటూ ప్రశ్ని ంచారు. కులం మతం వర్గాల పేరుతో ఓట్లు దండుకునే కాంగ్రెస్ పార్టీ దేశానికి చేసింది ఏమీ లేదని బిజెపికి రాబోయే ఎన్నికల్లో 400 స్థానాలు ఖాయమని అన్నారు. అనంతరం బిజెపి శాసనసభ పక్ష నాయకులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలకు హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసే వరకు ఊరుకునేది లేదని కాళేశ్వరం విషయంలో సిబిఐ విచారణకు పోవాలని అలాగే రాబోయే ఎన్నికలలో చేవెళ్లలో బిజెపి జెండా ఎగరవేస్తుందని తెలిపారు. అనంతరం కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నేటి రాజకీయ నాయకులు తమ స్వార్థం కోసం అధికార పార్టీలోకి మారుతున్నారని తాను మోడీ సారాధ్యంలో దేశంలో జరుగుతున్న అభివృద్ధికి భారతీయ జనతా పార్టీలో చేరడం జరిగింది అని తెలిపారు. రాష్ట్ర నాయకులు కొలను శంకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరచడానికి ప్రతి కార్యకర్త సైనికుని మాదిరిగా పనిచేయాలని కోరారు. ముచ్చటగా మూడోసారి నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అందెల శ్రీరాములు యాదవ్, పసునూరి బిక్షపతి చారి, మది రాజశేఖర్ రెడ్డి, గుర్రం మల్లారెడ్డి, గాజుల మధు, సోమేశ్వర్, కీసర గోవర్ధన్ రెడ్డి, కరుణానిధి, లీల రవి నాయక్, రాధా ధీరజ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## భార్యపేరిట కొన్నా అది కుటుంబ ఆస్తే: అలహాబాద్ హైకోర్టు

ప్రయాగరాజ్, ఫిబ్రవరి 23: స్వతంత్రంగా ఆదాయ వనరులు లేని, కేవలం గృహిణిగా ఉన్న వారి పేరిట వారి భర్తలు కొనుగోలు చేసిన ఆస్తి కుటుంబ ఆస్తిగానే పరిగణించాలని అలహాబాద్ హైకోర్టు పేర్కొన్నది. హిందూ భర్తలు తమ భార్యల పేరిట ఆస్తులు కొనటం సర్వసాధారణమని జస్టిస్ అరుణ్‌కుమార్ సింగ్ దేశ్వాల్ అన్నారు. మరణించిన తన తండ్రి ఆస్తికి సహ యాజమాన్యాన్ని ప్రకటించాలని ఓ కొడుకు వేసిన పిటిషన్ విచారణ సందర్భంగా న్యాయమూర్తి ఈ తీర్పునిచ్చారు. భారతీయ సాక్ష్యాధారాల చట్టంలోని సెక్షన్ 114 ప్రకారం స్వతంత్రంగా ఆదాయం లేని భార్య పేరుతో కొన్న ఆస్తి ఆ కుటుంబ ఆస్తి అవుతుందని స్పష్టం చేశారు. భార్య సంపాదించిన ఆదాయంతో ఆస్తిని కొన్నట్టు రుజువు చేయకపోతే ఆ ఆస్తిని భర్త సంపాదనతో కొన్నట్టు పరిగణించాలని న్యాయమూర్తి పేర్కొన్నారు.



## రష్యా, ఉక్రెయిన్ పోరుకు రెండేండ్లు.. యుద్ధం ముగిసేది ఎప్పుడు? గెలిచేది ఎవరు?

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23: రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమై సరి గ్గా రెండేండ్లు గడిచాయి. అయితే ఈ సుదీర్ఘ యుద్ధం ముగిసేది ఎప్పుడు? గెలిచేది ఎవరు? అనేదానిపై స్పష్టత కనిపించడం లేదు. యుద్ధం ఉక్రెయిన్ ప్రజల జీవితాలను అస్తవ్యస్తం చేసింది. తమ లక్ష్యాలను సాధించిన తర్వాతే యుద్ధానికి ముగింపు ఉంటుందని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఇటీవల వ్యాఖ్యానించడం ప్రాధా న్యం సంతరించుకొన్నది. 2022, ఫిబ్రవరి 24న రష్యా సైనిక చర్య పేరుతో ఉక్రెయిన్‌పై దాడులు ప్రారంభించింది. రష్యా సైన్యం దాడు లు.. ఉక్రెయిన్ బలగాల ప్రతి దాడులతో ఇది భీకర యుద్ధంగా మారి ంది. ఇరువైపులా వేలాదిగా సైనికులు, సాధారణ పౌరులు మరణ ించగా.. అంత కంటే ఎక్కువ సంఖ్యలో గాయపడ్డారు. మరణాల సంఖ్యపై రెండు దేశాలు అధికారిక ప్రకటనలు చేయకపోవడంతో, మృతిచెందిన వారి సంఖ్యపై స్పష్టత లేదు. కాగా, యుద్ధంలో రష్యా వైపు 1,20,00 మంది సైనికులు మరణించగా.. దాదాపు 1,80,000 మంది గాయపడ్డారని అమెరికా రక్షణశాఖ అధికారులు ఇటీవల పేర్కొన్నారు. అదేవిధంగా 70 వేల మంది ఉక్రెయిన్ జవాన్లు మరణించగా.. లక్ష మందికి పైగా గాయపడ్డారని తెలిపారు.





# నాదర్గుల్ సాయిరాంనగర్‌కాలనీలో అక్రమ నిర్మాణం

### సర్వేనెంబర్ 733,/ 736 ప్లాట్ నెంబర్ 240- 100 గజాల ప్లాటు ఆక్రమించి ఇంటి నిర్మాణం

**బాధితులు అడిగితే దిక్కున చోట చెప్పుకొమ్మని బెదిరింపులు**

**ప్లాట్ నీదైతే నోటీసులు పంపించుకో అంటూ వెటకారం**

**వార్త మిర్రర్ దినపత్రికకు ఫిర్యాదు చేసిన బాధితులు**

(గణేష్ సాగర్, వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ )



నాదర్గుల్ మున్సిపల్ పరిధిలో సర్వేనెంబర్ 733 / 736 సాయిరాం నగర్ కాలనీ పరిధిలో సాజిదా సుల్తానా ప్లాట్ నెంబర్ 240 / ఏ 100 గజాల స్థలాన్ని 1986లో కొనుగోలు చేశారు. స్థానికంగా కొన్ని సంవత్సరాలు లేకపోవడంతో పక్క నున్న 100 గజాల ప్లాటుతో పాటు, సాజిద సుల్తానా 100 గజా ల ప్లాట్ ని కూడా కలుపుకొని అక్రమంగా ఇంటి నిర్మాణం చేప ట్టారు. తను చేపట్టిన ఇంటి నిర్మాణానికి ఎలాంటి ప్రభుత్వ అను మతులు లేకపోవడం విచిత్రం. ఆన్లైన్ లో "ఇంటి నెంబర్ అప్లై చేసుకుని ఏకంగా ఇంటినే నిర్మించాడు. తన ఇంటి నెంబర్ 9-1-N A 0008 పై ఎలాంటి టాక్సు కట్టకపోవడం గ్రామపంచాయతీ మున్సిపల్ అనుమతులు లేకపోవడం ఆశ్చ ర్యకరం .బడంగ్ పేట్ మున్సిపల్ కార్యాలయంలో ఇంటి నిర్మా ణం గురించి ఆరా తీయగా ఆ ప్రాంతం ఎఫ్.టి .ఎల్ ఉందని, ఆ నిర్మాణానికి మున్సిపల్ కార్పొరేషన్ నుంచి ఎలాంటి అను మతులు లేవని తేల్చి చెప్పారు. ప్లాట్ కబ్జాకు పాల్పడ్డ నిందితుడు మాత్రం స్థానిక నాయకుల అండదండలతో మున్సిపల్ ఆఫీసులో నకిలీ పత్రాలను చూపిస్తూ భూమి నాదే అని దబాయిస్తున్నట్లుగా బాధితుడు తెలియజేశారు . వంద గజాల భూమిని నకిలీ పత్రాలతో రెండు సార్లు రిజిస్ట్రేషన్ చేయించి, మూడవ డాక్యుమెంట్ గా నకిలీ పత్రాలను చూపిస్తున్నారు. 100 గజాల భూమి కోల్పోయిన బాధితురాలు సాజిద సుల్తానా కు న్యాయం జరిగేలా అధికారులు తక్షణమే స్పందించాలని, అలాగే అక్రమంగా ఇంటి నిర్మాణం చేపట్టిన వ్యక్తిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అక్రమ నిర్మాణ ఇంటిని కూల్చి.,సాజిదా సుల్తానాకు వంద గజాల స్థలాన్ని అప్పగించాలని బాధితులు ప్రభుత్వ అధికారులను వేడుకుంటున్నారు.



## సర్కిల్ 3 ఉపకమిషనర్ పదవీ బాధ్యతలు స్వీకరించిన తిప్పర్తి యాదయ్యను కలిసి శాలువాతో సత్కరించిన కాంగ్రెస్ నాయకుడు ఉమేష్ గౌడ్

ఎల్బీనగర్ ,23 ఫిబ్రవరి జిహెచ్ఎంసి ఈస్ట్ జోన్ సర్కిల్ 3 హయత్ నగర్ డిప్యూటీ కమిషనర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల ఉద్యమ నాయకుడు తిప్పర్తి యాదయ్యను పలువురు కలిసి సన్మానించారు. ఎల్బీనగర్ జిహెచ్ఎంసి హయత్ నగర్ సర్కిల్ కార్యాలయంలో ఎల్బీనగర్ నియోజకవర్గం బిఎన్ రెడ్డి డివిజన్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఉమేష్ గౌడ్ శుక్రవారం డిప్యూటీ కమిషనర్ తిప్పర్తి యాదయ్యను కలసి పూల బోకే అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. రాజకీయాలకు అతీతంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం న్యాయబద్ధంగా పనిచేయాలని కమిషనర్ యాదయ్యను ఉమేష్ గౌడ్ కోరారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజలు, కాలనీ వాసులు, స్వచ్ఛంద సంఘాలు, ప్రజా ప్రతినిధుల సహకారం ,సలహాలు, సూచనలతో హయత్ నగర్ సర్కిల్ పరిధిలోని ప్రజా సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని కమిషనర్ యాదయ్య చెప్పారు. కమిషనర్ యాదయ్యను అభినందనలు తెలిపిన వారిలో కాంగ్రెస్ నాయకుడు ఉమేష్ గౌడ్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రవీణ్ గౌడ్ ,రాంబాబు గౌడ్, సహదేవ్ గౌడ్ ,హరిశంకర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## రాజ్యసభ ఎంపీ అనిల్ యాదవ్ ని సన్మానించిన ఆకుల శ్రవణ్

వార్త మిర్రర్, మల్కాజ్‌గిరి:కాంగ్రెస్ నుండి రాజ్యసభ ఎంపీగా నియమితులైన అనిల్ కుమార్ యాదవ్ ను పీసీసీ బీసీ సెల్ మాజీ కార్యదర్శి ఆకుల శ్రావణ్ కుమార్ శుక్రవారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శ్రవణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసే వారికి తప్పకుండా గుర్తింపు ఉంటుందని పేర్కొన్నారు. అనిల్ కుమార్ యాదవ్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోమల్కాజిగిరి సర్కిల్ కు చెందిన సీనియర్ నాయకులు విమలానంద్, చంద్రశేఖర్, భాస్కర్, నర్సింగరావు, ప్రవీణ్ తదితరులు కలసి అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు.



## ఇసుక అక్రమ రవాణా డంపులను పట్టుకున్న సిద్దిపేట టాస్క్ ఫోర్స్ , బెజ్జంకి పోలీసులు

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి23

ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా బెజ్జంకి పోలీస్ స్టేషన్ పరిధిలోని గాగిల్లాపూర్,బెజ్జంకి ఎక్స్ రోడ్ వద్ద ఇసుక డంపులు ఉన్నాయని నమ్మదగిన సమాచారంపై టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు సిబ్బంది, బెజ్జంకి పోలీసులు కలసి వెళ్లి వెతికి పట్టుకున్నారు.బెజ్జంకి పోలీసులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి తగు చర్య తీసుకుంటారు.ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు, బెజ్జంకి పోలీసులు మాట్లాడుతూ ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పిడిఎస్ రైస్, అక్రమ రవాణా చేసిన పేకాట, జూదం, గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయించిన కలిగి ఉన్న చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటువంటి సమాచారం.ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ ఆఫీసర్స్ 8712667447, 8712667446, నెంబర్లకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని అధికారులు తెలిపారు.



## శ్రీ మత్స్యగిరి లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం వారి టెండర్ ప్రకటన

వలిగొండ వార్త మిర్రర్ ఫిబ్రవరి 23యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో వెలసిన శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో తేదీ 28. 2024 నుండి 01.03. 2024 శుక్రవారం మధ్యాహ్నం 11.50 నిమిషంలోపు ఈ టెండర్లు వేయాలి. ఇట్టి టెండర్ల బాక్స్ మధ్యాహ్నం 12 గంటలకు సీల్ చేయబడుతుంది. తదుపరి మధ్యాహ్నం ఒకటి 01.30 నిమిషాలకు దేవస్థానం ఈవో గ్రామ పెద్దల సమక్షంలో ఈ టెండర్ ప్రక్రియప్రారంభమవుతున్నది.కావున భక్తులు టెండర్దారులు దేవస్థానం వారికి కావాల్సిన సామాగ్రి కొరకు షీల్డ్ టెండర్లు వేయగలరని కోరడం జరిగినది.ఈ షీల్డ్ టెండర్లను శ్రీయుత కమిషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ పేరుమీద చెల్లుబాటు ఉండేలా ఈ షీల్డ్ టెండర్ లో పాల్గొనే టెండర్దారులు 10,000/వేల రూపాయలతో ధరావత్తుతో డిడి రూపంలో గానీ నగదు రూపంలో గానీ చెల్లుబాటు అయ్యేవిధంగా షీల్డ్ టెండర్లులో పాల్గొనాలని టెండర్ షెడ్యూల్ ధర 2000/- రూపాయలుగా ఉంటుందని శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఇవో మోహన్ బాబు కోరారు.ఈ టెండర్ల కాలపరిమితి ఒక సంవత్సరం ఉంటుందని తేది.01.04. 2024 నుండి తేది.31.03 2025 వరకు ఈ టెండర్ల కాల పరిమితి ఉంటుందని ఆయన అన్నారు.టెండర్లలో కావలసిన సామాగ్రి వివరములు1. పులిహోర కవర్స్ లడ్డు కవర్స్ కోసం టెండర్ 2. కరెంటు సామాగ్రి సరఫరా 3.బ్లీచింగ్ పౌడర్ ఫినాయిల్ సున్నం యాసిడ్ కొబ్బరి పొరకలు తదితర సామాను 4. పండుగలకు బ్రహ్మోత్సవాలకు పూలు పూలదండలు పండ్లు బ్రహ్మోత్సవ సమయంలో ఆలయ అలంకరణ కోసం పూలు వేయటం కొరకు.ఈ టెండర్ వేయడానికి ధరావత్ రూపాయలు10000/ డిడి రూపంలో నగదు రూపంలో గానీ యూనియన్ బ్యాంక్ వేముల కొండ మరియు కెనరా బ్యాంక్ అరుర్ లలో దేవాదాయ కమిషన్ పేరు మీద చెల్లుబాటు అయ్యే విధంగా డీడీలు తీసి టెండర్లో పాల్గొనాలని దేవస్థానం ఇవో సెల్వాద్రి మోహన్ బాబు కోరారు.ఈ కార్యక్రమంలో దేవాలయం సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని ఎంపీ అరవింద్ విమర్శించడం సరికాదు



కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, ఫిబ్రవరి 23..కాంగ్రెస్ ను విమర్శించే ముందు రాజకీయంగా ఎక్కడ నుంచి వచ్చారో ఆత్మపరిశీలన చేసుకోవాలి . టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి శేర్ నర్సారెడ్డి.రాజకీయాల్లో సుదీర్ఘకాలంగా కొనసాగుతూ మచ్చలేని మనిషిగా గుర్తింపు పొందిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్ విమర్శించడం సరికాదనీ , కాంగ్రెస్ పార్టీని విమర్శించే ముందు రాజకీయంగా ఎక్కడ నుంచి వచ్చారో ఆత్మపరిశీలన చేసుకోవాలని టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి శేర్ నర్సారెడ్డి సూచించారు . కోరుట్లలో శుక్రవారంనాడు విలేకరులతో శేర్ నర్సారెడ్డి మాట్లాడుతూ నిజామాబాద్ ఎంపీ అరవింద్ సంచలనాల కోసమే రెచ్చగొట్టే కామెంట్స్ చేస్తున్నారనీ, రాజకీయ జీవితంలో హుందాగా వ్యవహరించి తన చిల్లర మాటలను మానుకోవాలని హితవు పలికారు . ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి రాజకీయ జీవితం అంతా వయస్సు కూడా అరవింద్ కు లేదనీ , కాంగ్రెస్ పార్టీ లేకుంటే ఎంపీ అరవింద్ కు రాజకీయ పుట్టుకే లేదన్నారు . గత పార్లమెంట్ ఎన్నికల సమయంలో పసుపు బోర్డు ఏర్పాటు చేస్తానని బాండ్ పేపర్ తో ప్రజలను మోసం చేసిన అరవింద్ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రధాని నరేంద్ర మోడీ చేత ప్రకటించిన పసుపు బోర్డు మంజూరు ఇంకా పేపర్లకే పరిమితం చేసి ఏర్పాటు ప్రక్రియను ప్రారంభించడంలో తీవ్ర జాప్యం చేస్తూ రైతులను మభ్యపెట్టడానికి ప్రయత్నం చేస్తున్నారనీ శేర్ నర్సారెడ్డి ఆరోపించారు . ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోనూ ధర్మపురి అరవింద్ కల్లబొల్లి మాటలను నమ్మకుండా కోరుట్ల నియోజకవర్గ ప్రజలు తిప్పికొట్టారనీ , గత ఐదేళ్లలో ఎంపిగా ఆయన చేసిన అభివృద్ధి శూన్యమనీ , వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో ధర్మపురి అరవింద్ కు ఓటమి తప్పదనీ , కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారనీ టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి శేర్ నర్సారెడ్డి తెలిపారు .



## సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలను కూల్చివేసిన జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు

సికింద్రాబాద్, వార్తా మిర్రర్ ఫిబ్రవరి 23.... సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలోని తార్నాక, మెట్టుగూడ డివిజన్లలో రెండు వేరువేరు చోట్ల అక్రమ నిర్మాణాలను టౌన్ ప్లానింగ్ అధికారులు శుక్రవారం కూల్చివేశారు. తార్నాకలో నిభంధనలకు విరుద్ధంగా వేసిన ఓ షెడ్ ను, అదేవిధంగా మెట్టుగూడలోని ఇంటి నెం. 11.3.488 గల అపార్ట్ మెంట్ గోడలను కూడా తొలగించారు. ఏసీపి రజిత ఆదేశాలమేరకు టీపీఎస్ సరిత సిబ్బందితో రెండు చోట్ల నిర్మాణాలను కూల్చివేశారు. నిభంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన నిర్మాణాలను తొలగిస్తామని సెక్షన్ ఆఫీసర్ సరిత పేర్కొన్నారు. ఈ కూల్చివేతలో సిబ్బంది చందు, ఆంజనేయులు, నాగయ్య, ప్రకాష్, మౌనిక, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత అకాల మరణం ఎంతో కలచివేసింది.... డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 23... కంటోన్మెంట్ శాసన సభ్యురాలు కుమారి లాస్య నందిత అకాలమరణం చాలా బాధాకరం అని డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత రెడ్డి, మరియు కార్మిక విభాగ అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డి పేర్కొన్నారు. లాస్య నందిత మరణ వార్తను తెలుసుకున్న డిప్యూటీ మేయర్ దంపతులు కారా?నాలోని లాస్య నందిత నివాసానికి చేరుకుకొని సంతాపం వ్యక్తం చేసారు. కారా?న లోని లాస్య నందిత నివాసంలో పార్థివ దేహాన్నికి నివాళి అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగడ సానుభూతి తెలిపారు.ఆమే ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానాని చెప్పారు.

## వ్యక్తిపై కిడ్నాప్ పోస్కో కేసు నమోదు వలిగొండ ఎస్సై మహేందర్ లాల్



వలిగొండ వార్త మిర్రర్ ఫిబ్రవరి 23యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ఆరూరు గ్రామంలో కిడ్నాప్ మరియు పోక్సో కేసు నమోదు చేసినట్లు శుక్రవారం వలిగొండ ఎస్సై డి మహేందర్ లాల్ తెలిపారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బండారి రాజు తండ్రి యాదగిరి వయసు 33 సంవత్సరాలు అరూరు గ్రామంలో కూలి పని చేస్తూజీవిస్తున్నాడు,ఇతడు ఎర్ర గొల్లపాడు గ్రామం జనగాం మండల్ మరియు జనగాం జిల్లాకు చెందిన వ్యక్తిగా పోలీసులు తెలిపారు. ఇతన్ని అరెస్టు చేసి క జ్యూడిషల్ రిమాండ్ కొరకు కోర్టు ముందు హాజరు పరిచినట్లు వలిగొండ ఎస్సై మహేందర్ తెలిపారు.



## పారిశుధ్యం పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి -తుర్కయంజల్ మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ రెడ్డి

అబ్దుల్లా పూర్ మెట్, వార్త మిర్రర్: తుర్కయంజల్ మున్సిపాలిటీ నీ పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరు పాటు పడాలని కమిషనర్ సత్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం పారిశుధ్య కార్మికులతో కలిసి మున్సిపాలిటీలోని పలు ప్రాంతాలలో పర్యటించి ప్లాస్టిక్, పారిశుద్ధంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ప్లాస్టిక్, పర్యావరణం, పారిశుద్ధంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. వేసవికాలం దృష్టిలో ఉంచుకొని పారిశుద్ధ కార్మికులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రవీణ్, వినయ్, ఈ ఈ హరీష్, జవాన్లు పాల్గొన్నారు.



## కనకదుర్గమ్మకు వడిబియ్యం బండ్లు బోనాలు

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 23 :


యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని ప్రజలు" శ్రీ కనకదుర్గమ్మ దేవాలయం పునః ప్రతిష్టాపన మహోత్సవంలో భాగంగా శుక్రవారం రోజున శ్రీ కనకదుర్గమ్మ తల్లికి ఉదయం వడి బియ్యం పోసే కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం బండ్లు బోనాలు ఆలయం చుట్టూ ప్రదక్షిణలు అనంతరం కనకదుర్గమ్మ వారికి బోనాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు,ప్రజలు, భక్తులు అందరూ ఊరేగింపుగా గడి మైసమ్మ/ ఎల్లమ్మ గుడి దగ్గర నుండి శివాలయం ముందు నుండి బయలుదేరి కనకదుర్గమ్మవారి చుట్టూ ప్రదక్షిణలు చెసిన పిదప మహిళలు బోనాలు సమర్పించినారు. బోనాలు సమర్పించిన వారిలో ఎంపిటిసి యాస కవిత ఇంద్రారెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల మహిళ అధ్యక్షురాలు సోలిపురం అరుణ ఉపేందర్ రెడ్డి, మాజీ ఎంపిపి ప్రతికంఠం హేమలత పూర్ణచందర్ రాజు, యాస అంజమ్మ లక్ష్మారెడ్డి,యాస మానస వెంకట్ రెడ్డి,బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్, డి నవ్య భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని శ్రీ కనకదుర్గమ్మ దేవాలయ భక్త బృందం, ఆలయ కమిటీ పర్యవేక్షణలో కొనసాగించారు.

# శ్రీసీతారామ లక్ష్మణ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

### పాల్గొననున్న మంత్రి కోమటిరెడ్డి, ఎమ్మెల్యేలు బిఎల్ఆర్, జైవీర్రెడ్డి

### లిఆలయ కమిటీ చైర్మన్ సాతునూరి వెంకటేశ్వర్లు





మిర్యాలగూడ, ఫిబ్రవరి 23:-( వార్త మిర్రర్)మిర్యాలగూడ మండలంలోని చిల్లాపురం శ్రీ సీతారామ, లక్ష్మణ, ఆంజనేయ స్వామి దేవస్థానం విగ్రహ ప్రతిష్ట మహోత్సవం ఈనెల 24, 25, 26న నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్, ప్రముఖ రైస్ మిల్లర్ సాతునూరి వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం స్థానికంగా మాట్లాడుతూ మండల పరిధిలోని చిల్లా పురం గ్రామంలో నిర్మించిన శ్రీశ్రీశ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి దేవస్థానం గణపతి కీర్తి ధ్వజ విగ్రహ యంత్ర ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమాలను శనివారం నాడు వేద పండితులు అనుమల వెంకటేశ్వర శర్మ, శరత్ కుమార్ శర్మల పర్యవేక్షణలో శని, ఆది, సోమవారాలలో అత్యంత వైభవోపేతంగా ఆలయ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు. శనివారం ఉదయం మంగళ వాయిద్యాలతో గోపూజ, వేద స్వస్తి, విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం, సాయంత్రం అగ్ని మధనం, వాస్తు మండపారాధన, వాస్తు హోమం అనంతరం మంత్రపుష్పం తీర్థ ప్రసాద వితరణ జరుగుతుందన్నారు. అదేవిధంగా 25న ఆదివారం విఘ్నేశ్వర పూజతో ప్రారంభమై సాయంత్రం వేళ బలిహరణ శ్రీ సీతారామచంద్ర స్వామి విగ్రహాల ప్రతిష్ట, ఊరేగింపు, రామతారకమూల మంత్ర హోమాలు నిర్వహించబడతాయని సాయంత్రం తీర్థప్రసాద వితరణ ఉంటుందన్నారు. 26న సోమవారం విఘ్నేశ్వర పూజతో ప్రారంభమయ్యే కార్యక్రమాలు ఉదయం 10:10 నిమిషాలకు ఉత్తరా నక్షత్ర యుక్త, మేషలగ్న పుష్కరాంశమున ప్రతిష్ట ముహూర్తము, యంత్ర స్థాపన, విగ్రహ ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట, కళాన్యాసము కళా హోమం తోబాటు సీతారాముల వారికి ప్రతిష్ట దేవతలకు ప్రధమ పూజ, మంటప ఆవాహిత దేవతా హోమములు, మహా పూర్ణాహుతి, శాంతి కళ్యాణం ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలు వినియోగం, అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. 26న జరిగే విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, సాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి, జిల్లా ఎస్పీ చందన దీప్తి, మిర్యాలగూడ ఆర్డీవో బి.చెన్నయ్య, మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ, మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కరరావు, తిప్పన విజయసింహారెడ్డి, జూలకంటి రంగారెడ్డి, రాష్ట్ర రైసుమిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, మిర్యాలగూడ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, పట్టణ ప్రముఖ వ్యాపారస్తులు, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ కార్యవర్గ సభ్యులు, దాతలు హాజరవుతారని మూడు రోజులు పాటు అత్యంత వైభవపీతంగా నిర్వహించబడే ఆలయ ప్రతిష్ట కార్యక్రమాలలో భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు కోట్ల శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి అనుముల శ్రీనివాస్ రెడ్డిలు కోరారు.



## రాష్ట్ర ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ ను కలిసిన పేట భాస్కర్

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, ఫిబ్రవరి 23. రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే అది శ్రీనివాస్ ను మర్యాద పూర్వకంగా రుద్రంగిలో కలిసినట్లు తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు పేట భాస్కర్ తెలిపారు. శుక్రవారం రుద్రంగిలో కోరుట్ల సంఘ నాయకులతో అది శ్రీనివాస్ ను కలిసి పలు సంఘ అభివృద్ధి విషయాలపై మాట్లాడినట్లు దానికి సానుకూలంగా స్పందించారని పేట భాస్కర్ తెలిపారు. తనతో పాటు సంఘ నాయకులు శనిగారపు నరేష్, మారంపల్లి నర్సయ్య, చిట్యాల చంద్రయ్య,బలవంతుల నర్సయ్య, బొమ్మెన రాజారామ్ తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్లలో విద్యుత్ సబ్ స్టేషన్ ఆపరేటర్ దారుణ హత్య



శంకర్‌పల్లి: ఫిబ్రవరి 23: (వార్త మిర్రర్ న్యూస్): చేవెళ్ల మండల పరిధిలోని ఆలూరు విద్యుత్ సబ్ స్టేషన్ లో ఆపరేటర్ గా పనిచేస్తున్న హర్యా (40) హత్యకు గురయ్యాడు. దుండగులు అతడిని హత్య చేసి సబ్ స్టేషన్ ఫోన్, పర్సనల్ ఫోన్లు తీసుకుని పారిపోయారు. మృతుడు శంకర్‌పల్లి మండలం మోకిల గ్రామానికి చెందిన హర్యా ఆలూరు సబ్ స్టేషన్ లో రెండేళ్లుగా ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్నట్లు సమాచారం. ఈ మేరకు కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీఐ లక్ష్మారెడ్డి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. మోకిల గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## రోడ్డు ప్రమాదంలో ఎరువగూడ వాసి మృతి



శంకర్‌పల్లి: ఫిబ్రవరి 23: (వార్త మిర్రర్ న్యూస్): గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ వినాయక్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధి ఎరువగూడ గ్రామానికి చెందిన కుసుమగళ్ళ వెంకటేష్ (31) వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తుండేవాడు. 22వ తేదీ గురువారం రాత్రి పల్సర్ బైక్ పై మన్ సాన్ పల్లి గ్రామంలో జరిగిన డిన్నర్ కి వెళ్లి ఇంటికి తిరిగి వస్తుండగా ఫతేపూర్ బ్రిడ్జి దగ్గర గుర్తుతెలియని వాహనం ఢీకొనగా తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు మృతుడి భార్య స్వాతి శుక్రవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.



## బిఆర్ఎస్ పార్టీని వీడనున్న కౌన్సిలర్ సంధ్యారాణి అశోక్ కుమార్

శంకర్‌పల్లి: ఫిబ్రవరి 23: (వార్త మిర్రర్ న్యూస్): శంకర్‌పల్లి మున్సిపాలిటీకి చెందిన మాజీ జెడ్పిటిసి, 2వ వార్డు కౌన్సిలర్ సంధ్యారాణి అశోక్ కుమార్ బిఆర్ఎస్ పార్టీని వీడనున్నారని వార్తలొస్తున్నాయి. శుక్రవారం వికారాబాద్ జడ్పీ ఛైర్ పర్సన్ సునీత, ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డిని నగరంలోని వారి నివాసంలో కౌన్సిలర్ దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు. కొద్ది రోజుల్లోనే పార్టీలో చేరుతారనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. మరి కొద్ది రోజులలో ఇంకా కొంత మంది కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలో చేరుతారని జోరుగా ప్రచారం జరుగుతుంది. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీటీసీ మహమ్మద్ ఎజాస్ ఉన్నారు.



## చిన్ననాటి స్నేహితునికి అండగా నిలిచిన తోటి స్నేహితులు

### స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన చిన్ననాటి మిత్రులు

దేవరకొండ ఫిబ్రవరి 23 వార్త మిర్రర్ :ఆ కుటుంబాన్ని విధి వెక్కిరించింది.ఆ కుటుంబంలో వరస మరణాలతో కుటుంబం చిన్నాభిన్నమయింది. ఇటీవలే గత సంవత్సరం తన వివాహిత అయిన కూతురు మరణం నేడు తన భార్య మరణం తో దిక్కుతోచని స్థితిలో పడ్డాడు ......వివరాల్లోకెళ్తే దేవరకొండ పట్టణంలోని గాంధీ బజార్ కు చెందిన జోర్రీగల యాదగిరి కూలీగా పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు.భార్యతో పాటు ముగ్గురు ఆడపిల్లలు మొదటి అమ్మాయి వివాహం చేయగా గత సంవత్సరం పెద్ద కూతురు మృతి చెందింది.గత వారం క్రిందట తన భార్య సైతం మృతి చెందడంతో తీవ్రమైన దుఃఖంలో ఇంటిపట్టునే ఉంటున్న జోర్రీగల యాదగిరి చిన్ననాటి స్నేహితులు బాసటగా నిలిచారు. శుక్రవారం దేవరకొండలో ఒకటి నుండి పదవ తరగతి వరకు జోర్రీ గల యాదగిరి తో చదువుకున్న చిన్ననాటి స్నేహితులు మరణ వార్త విని యాదగిరి కుటుంబాన్ని ఆదుకోవాలని తలంచి యుఎస్ లో ఉన్న తన స్నేహితులతో కొంత ఆర్థిక సహాయాన్ని ఆశించి శుక్రవారం యాదగిరి కుమార్తెల పేరిట ఫిక్స్ డిపాజిట్ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ చిన్ననాటి స్నేహితులు ఆపదలో ఉన్నప్పుడు ఆదుకోవాలని తలంచామని అన్నారు ..కొన్ని కారణాలవల్ల యాదగిరి కుటుంబం ఆర్థిక కారణాలవల్ల సెటిల్ కాలేదని దీంతో కూతురు మరణం భార్య మరణాన్ని జీర్ణించుకోలేక పోతున్నాడని అన్నారు . తాము ఇచ్చే సహాయం ఆర్థిక సహాయం కొంతమేర కన్నా సహాయపడుతుందని తెలిపారు. భవిష్యత్తులో సైతం 1985 -86 10వ తరగతి బ్యాచ్ స్నేహితులమంతా అండగా ఉంటామని తెలిపారు. యాదగిరి కుటుంబాన్ని ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు తెలిపారు. స్వచ్ఛంద సంస్థలు వ్యాపార సంస్థలు కుమార్తెలకు సహాయం ఆర్థికంగా సహాయం అందించాలని వారు అభ్యర్థించారు.

# సీపిఎస్ విధానాన్ని సీఎం రేవంత్ రెడ్డి రద్దు చేస్తారని పూర్తిగా నమ్ముతున్నాం: రంగారెడ్డి జిల్లా సిపియస్ అధ్యక్షులు తాహేర్ అలీ





శంకర్‌పల్లి: ఫిబ్రవరి 23: (వార్త మిర్రర్ న్యూస్): సీపిఎస్ విధానాన్ని సీఎం రేవంత్ రెడ్డి రద్దు చేస్తారని పూర్తిగా నమ్ముతున్నాం అని రంగారెడ్డి జిల్లా సిపియస్ అధ్యక్షులు తాహేర్ అలీ అన్నారు. శుక్రవారం రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీధర్ బాబు, ఎమ్మెల్సీ కోదండరాం లను ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర సిపిఎస్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం తాహెర్ అలీ మాట్లాడుతూ సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి, 1980 పెన్షన్ రూల్స్ ప్రకారం పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని కోరామని పేర్కొన్నారు. 2004 సంవత్సరం తరువాత నియామకం ఐన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని ప్రవేశ పెట్టడం వల్ల సుమారు 30 సంవత్సరాలపాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరుస్తూ ప్రజా పాలనలో క్రియాశీలక పాత్ర పోషించిన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ అనంతరం వృద్ధాప్యంలో పెన్షన్ సౌకర్యం లేక ఆర్థిక, అనారోగ్య సమస్యలతో మానసిక ఆందోళనకు గురి అవుతున్నారని, మరణించిన, పదవీ విరమణ పొందిన సిపిఎస్ ఉద్యోగుల కుటుంబాల పరిస్థితి అత్యంత దయనీయంగా ఉదని, వెంటనే సిపిఎస్ విధానం రద్దుచేసి ఆయా కుటుంబాలకు పెన్షన్ సౌకర్యం కల్పించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.సిపిఎస్ విధానం రద్దు కోరుతూ తెలంగాణ రాష్ట్ర సిపిఎస్ ఉద్యోగుల సంఘం (తెలంగాణ స్టేట్ కాంట్రి బ్యూటరి పెన్షన్ స్కీమ్ ఎంప్లాయ్ యూనియన్) ఆధ్వర్యంలో గత దశాబ్ద కాలంగా పోరాటం చేస్తున్నామని, గత ప్రభుత్వం మాది ఎంప్లాయిస్ ఫ్రెండ్లీ ప్రభుత్వం అంటూనే మా సమస్యలు పరిష్కారించకుండా ఉద్యోగులను మోసం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇటీవల దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అన్ని రాష్ట్రాల్లో సిపిఎస్ విధానాన్ని రద్దు చేసిన విషయం అందరికీ తెలిసిందే. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో నందు సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తామని మంత్రులు హామీ ఇచ్చారని తెలిపారు.2004 సెప్టెంబర్ 1 తరువాత నియామకం ఐన దాదాపు 2 లక్షల పై చిలుకు సిపిఎస్ ఉద్యోగ కుటుంబాల ఆకాంక్ష మేరకు ఈ సమస్యను ఉద్యోగులు ఎదుర్కొంటున్న అత్యంత ఆవశ్యమైన సమస్యగా గుర్తించి ఈ విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి అతి త్వరలోనే రాబోయే ఎంపీ ఎన్నికల లోపే పాత పెన్షన్ పునరుద్ధరణకు కృషి చేయాలని, మీ ప్రజాపాలనలో పాత పెన్షన్ పునరుద్ధరణ ప్రకటన కోసం 2 లక్షల కుటుంబాలు ఎదురు చూస్తున్నారని వివరించి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నాగవెల్లి ఉపెందర్,రాష్ట్ర ఉపాధ్యక్షులు లింగమల్ల దర్శన్ గౌడ్,సురేందర్ సింగ్ ఠాగూర్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుదొంతి రెడ్డి పంకజ్ రెడ్డి,భక్తవత్సల రవికిరణ్,నల్గొండ జిల్లా కోశాధికారి అందుగుల విజయ్,నల్గొండ జిల్లా మహిళా కన్వీనర్ వల్లపుదాసు భూలక్ష్మి,జయశ్రీ సక్కుబాయి, విజయ్, రవికిరణ్, స్వర్ణలత, ఆంథోని, పద్మజ, చైతన్య, పుష్ప, సీతారాం వివిధ శాఖల ఉద్యోగులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అంగట్లో ఆడపిల్ల బొమ్మగా అమ్మకం

### రూ.25వేలు, తులం బంగారానికి ఆడ శిశువు విక్రయం
### ఆపై, మరో రూ.2లక్షలు డిమాండ్ చేసిన కన్నతల్లి
### చిన్నారిని వెనక్కిచ్చేసిన దంపతులు
### బస్తీపూర్ లో అమానవీయ ఘటన
### శిశు విహార్ కు చిన్నారి తరలింపు





చేవెళ్ల: ఫిబ్రవరి 23: ( వార్త మిర్రర్ న్యూస్): కొడుకు మీద ఆశ, డబ్బు మీద అత్యాశ ఉన్న తల్లిదండ్రులకు పుట్టిన ఓ ఆడపిల్ల అంగట్లో బొమ్మలా మారింది. ఈ లోకంలోకి వచ్చి 20 రోజులైనా కాకముందే శిశువు ఓ వస్తువులా చేతులు మారింది. ఇప్పటికే ముగ్గురు ఆడపిల్లలు కలిగిన ఓ తల్లి తన నాలుగో బిడ్డను 25వేల నగదు, తులం బంగారానికి అమ్మేసింది. ఆ పై మరో రూ.2లక్షలు డిమాండ్ చేసింది. దీంతో బిడ్డను కొన్న వారు చేతులెత్తేయగా తిరిగి కన్న తల్లి చెంతకు చేరిన ఆ శిశువును అధికారులు శిశు విహార్ కు తరలించే ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ అమానవీయ శిశు విక్రయ ఘటన చేవెళ్ల మండలం బస్తే పూర్ గ్రామంలో వెలుగుచూసింది. వివరాల్లోకి వెళ్తే.. గ్రామానికి చెందిన పిచ్చకుంట్ల మల్లేష్ సుజాత దంపతులకు 2018లో వివాహమైంది. వీరికి ఇప్పటికే ముగ్గురు ఆడపిల్లలు ఉండగా కొడుకు కోసం నాలుగో సంతా నానికి సిద్ధమయ్యారు. గర్భస్థ పరీక్షల్లో మళ్ళీ ఆడపిల్ల అని తేలడంతో గర్భస్రావానికి ప్రయత్నించి వైద్యుల సూచనలతో వెనక్కి తగ్గారు. ఈ క్రమంలో చేవెళ్ల ప్రభుత్వ ఆస్పత్రిలో ఫిబ్రవరి 3న సుజాత ఆడ శిశువును ప్రసవించగా అంగన్వాడీ కేంద్రంలో పాప పేరు సిరి అని నమోదు చేయించారు. అయితే, పోషణ భారం మోయలేక షాద్‌నగర్ నియోజకవర్గం కేశంపేట మండల అరిటాకులకు గ్రామానికి చెందిన రామచంద్రయ్య రత్నమ్మ దంపతులకు సిరిని అమ్మేశారు. వారి నుంచి రూ.25వేలు, తులం బంగారు చైన్ తీసుకుని విషయాన్ని గుట్టుగా ఉంచారు. అయితే, చిన్నారి సిరి తల్లిదండ్రుల వద్ద లేదని గుర్తించిన స్థానిక అంగన్వాడీ టీచర్ స్వప్న విషయాన్ని సిడిపీవో శోభారాణి, సూపర్ వైజర్ అనురాధ దృష్టికి తీసుకెళ్లింది. మరోపక్క రామచంద్రయ్య దంపతులకు ఫోన్ చేసిన సుజాత తనకు మరో రూ.2లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేయగా గొడవ జరిగింది. చివరికి శిశు విక్రయం గురించి తెలుసుకున్న శిశు సంక్షేమ శాఖ అధికారులు చిన్నారి సిరిని గ్రామానికి రప్పించారు. సిరిని అధికారికంగా దత్తత తీసుకునేందుకు రామచంద్రయ్య దంపతులు ముందుకు రాగా.. సుజాత మాత్రం రూ.2 లక్షల కోసం పట్టుబట్టింది. దీంతో సుజాత నుంచి భవిష్యత్తులో వేధింపుల ఎదుర్కోవాల్సి వస్తుందనే భయంతో రామచంద్రయ్య దంపతులు శిశువును తల్లికి అప్పగించారు. కాగా, శిశువును శుక్రవారం శిశువిహార్ కు బాలల సంరక్షణ జిల్లా అధికారి దేవేందర్ చారి అప్పగించారు. సుజాత దంపతులకు కౌన్సిలింగ్ ఇస్తామన్నారు.



## 29న మిర్యాలగూడలో బిజెపి విజయ సంకల్పయాత్ర

మిర్యాలగూడ, ఫిబ్రవరి :-23 (వార్త మిర్రర్) మిర్యాలగూడ నియోజకవర్గంలో బిజెపి విజయసంకల్ప యాత్ర సన్నాహక సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నూకల నరసింహారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 29వ తారీఖున యాత్ర మిర్యాలగూడ పట్టణానికి చేరుకుంటుందని బిజెపి పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు ప్రజలు యువకులు భారీ సంఖ్యలో పాల్గొని ఈ యొక్క యాత్రని విజయవంతం చేసి రానున్న పార్లమెంటు ఎన్నికల్లో నల్గొండ పార్లమెంట్ లో బిజెపి జెండాని ఎగిరేసి నరేంద్ర మోడీ కి బహుమతిగా ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాదినేని శ్రీనివాసరావు , దళిత మోర్చా రాష్ట్ర కార్యదర్శి మరియు యాత్ర జిల్లా ఇన్చార్జి పి సాంబయ్య , బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు కొండేటి సరిత , దళిత మోర్చా అధికార ప్రతినిధి ఏ రమేష్ , %దీజేవీ% రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిల్లంచర్ల అభి , జిల్లా ఉపాధ్యక్షులు రేపాల పురుషోత్తం రెడ్డి , మిర్యాలగూడ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ శ్రీ బాణావతి రతన్ సింగ్ నాయక్ , జిల్లా , పట్టణ , మండల అధ్యక్షులు మరియు తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ కార్యాలయంలో రికార్డులను తనిఖీ చేసిన జిల్లా అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి జి సురేష్

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 23 :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం శుక్రవారం రోజున జిల్లా అదనపు గ్రామీణభివృధి అధికారి జి సురేష్ ఉపాధి హామీ కార్యాలయం తనిఖీ చేసి రికార్డ్స్ పరిశీలించండం జరిగింది. అదేవిదంగా గ్రామాలలో ఎక్కువ మంది కూలీలకు ఉపాధి హామీ పనులు కల్పించాలని ఆదేశించారు.గరిష్ఠ వేతనం వచ్చేవిందంగా కూలీలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఇట్టి సమావేశంలో ఇంచార్జ్ ఎంపీడీఓ ఎండీ నిరంజన్ వలీ, ఏపీఓ రమేష్, ఈసీ సుంకరి శ్రీనివాస్, టిఏలు డి నిర్మల, ఏ మల్లేషం, డి శ్రీశైలం, జె యాదిరెడ్డి మరియు కంప్యూటర్ అపరేటర్లు బి శ్రావణ్ కుమార్ గౌడ్, మజీద్ పాల్గొన్నారు.



## ఆంధ్రజ్యోతి విలేకరి మల్లయ్యని పరామర్శించిన టి జేయు జిల్లా అధ్యక్షులు షానూర్

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 23 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయులు, ఆంధ్రజ్యోతి దినపత్రిక విలేఖరి తోట మల్లయ్యకు ఇటీవల బైపాస్ సర్జరీ చేసుకున్న విషయం తెలిసిన వెంటనే శుక్రవారం రోజున తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షానూర్ మరియు జిల్లా కమిటీ సభ్యులు కలిసి వారి ఇంటికి వెళ్లి పరామర్శించి, ఆరోగ్య యోగక్షేమాలను అడిగి తెలుసుకొని, మల్లయ్యకు మనోధైర్యాన్ని కల్పించారు. త్వరగా కోలుకోవాలని భగవంతున్ని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా కార్యదర్శి బోడ నరేష్ పట్టణఅధ్యక్షులు చింత కింది కృష్ణ, మండల అధ్యక్షులు చింతకింది వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## సమ్మక్క సరళక్క జాతరలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 23 :

యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలం కుర్రారం గ్రామంలో జరుగుతున్న సమ్మక్క సరళక్క జాతరలో పాల్గొని అమ్మవార్లకు ప్రణమిల్లీన ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్. వీరివెంటా బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## కుర్రారం చిన్న మేడారం సమక్క సారలమ్మ లను దర్శించుకున్న తాజా మాజీ ఎమ్మెల్యే గొంగిడి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 23 :

యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం కుర్రారం గ్రామంలోని చిన్న మేడారం శ్రీసమక్క సారలమ్మలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్న తాజా మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి. వీరివెంటా బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎన్ హెచ్ 163 పెద్ద కందుకూరు క్రాసింగ్ వద్ద డివెండర్స్ మధ్యలో ఉన్న పూల చెట్ల ఎత్తును తగ్గించాలి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 23 : యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం ఎన్ హెచ్ 163 రోడ్డు పెద్ద కందుకూరు విలేజ్ క్రాసింగ్ వద్ద ఆలేరు నుండి పెద్ద కందుకూరు విలేజ్ కి యాదగిరిగుట్టకి పోవడానికి రైట్ సైడ్ తీసుకోనే క్రమంలో హైదరాబాదు నుండి వరంగల్ కు వెళ్లే వాహనాలు వచ్చే సమయంలో రోడ్డుకు మధ్యలో ఉన్న పూల చెట్లు ఎత్తుగా ఉండటంతో వచ్చిపోయే వెహికల్స్ కనబడుట లేదు. కావున ఇట్టి మొక్కలను వన్ ఫీట్ హైట్ వరకే మెంటనుచేసి ప్రమాదాలు జరగకుండా చూడాలని పెద్ద కందుకూరు మాజీ సర్పంచ్ సీస మనోహర్ గౌడ్ కోరుతున్నారు.



## సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందితకు నివాళులు

దేవరకొండ ఫిబ్రవరి 23 వార్త మిర్రర్ :ఔటర్ రింగురోడ్డు రోడ్డు ప్రమాదంలో మరణించిన సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత చిత్రపటానికి దేవరకొండ పట్టణంలో శుక్రవారం నాడు స్థానిక ఐబి ఆవరణలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా లిదళిత రత్న అవార్డు గ్రహీత అడ్వకేట్ నూనె సురేష్ మాట్లాడుతూ దివంగత ఎమ్మెల్యే జి.సాయన్న కూతురు ప్రస్తుత కంటోన్మెంట్ ఎమ్మెల్యే గా 37సంవత్సరాల వయస్సులో ఎమ్మెల్యే గా గెలుపొందిన యువ ఎమ్మెల్యే లాస్య నందిత దుర్మరణం చెందటం చాలా బాధాకరం అన్నారు.లాస్య నందిత 2016లో గ్రేటర్ హైదరాబాద్ కవాడిగూడ కార్పొరేటర్ గా పని చేసిందన్నారు. లాస్య నందిత స్పూర్తితో నేటి యువత రాజకీయాల్లోకి రావాలి వారు పిలుపునిచ్చారు.లాస్య నందిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే లాస్య నందిత ఆత్మకు శాంతి చేకూరాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు డివిజన్ ప్రధాన కార్యదర్శి మేడ సైదులు, మాల మహానాడు దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు బోయిని చంద్రమౌళి, గోరటి మధు , గణేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేట జిల్లా కలెక్టర్ గా మిక్కిలినేని మను చౌదరి



వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 23సిద్దిపేట జిల్లా కలెక్టర్ గా మిక్కిలినేని మను చౌదరిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లా కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న ప్రశాంత్ పాటిల్ నీటిపారుదల శాఖ కార్యదర్శి గా బదిలీ అయ్యారు.కామారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్గా విధులు నిర్వహిస్తున్న మిక్కిలినేని మనుచౌదరి పదోన్నతిపై సిద్దిపేట జిల్లా కలెక్టర్గా బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు.ఇతని స్వస్థలం ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం దెందులూరు గ్రామానికి చెందిన మిక్కిలినేని మనుచౌదరి 2017 ఐఏఎస్ బ్యాచ్ అధికారి.



## గుర్తుతెలియని వ్యక్తులను పోలీసులకు అప్పగించిన గ్రామస్తులు

యాద్రాద్రి భువనగిరి, ఫిబ్రవరి 23( వార్త మిర్రర్ ):యాదాద్రి భువనగిరి జిల్లాయాదగిరిగుట్ట మండలం దాతర్ పల్లి గ్రామం లో ఫైనాన్స్ ఇస్తామని చెప్పి గుర్తుతెలియని వ్యక్తులు వచ్చి ఆ గ్రామంలో ఉన్న బ్యాంగిల్ స్టోర్ దగ్గరికి వెళ్లి మీ షాప్ పైన ఫైనాన్స్ ఇస్తామని చెప్పినారు. గ్రామస్తులకు అనుమానం వచ్చి 100కు ఫోన్ చెయ్యగా పోలీసులు వచ్చి పట్టుకెళ్లారు.అనంతరం విచారించగా వాళ్ళు గజ్వేల్ మండలం అని చెప్పారు.



## విజయలక్ష్మి మృతి బాధాకరం మాజీ దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

దేవరకొండ ఫిబ్రవరి 23 వార్త మిర్రర్ :దేవరకొండ పట్టణానికి చెందిన సరికొండ సుందర్ రాజ్ భార్య విజయలక్ష్మి మృతి బాధాకరం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శుక్రవారం దేవరకొండ పట్టణంలో విజయలక్ష్మి కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....విజయలక్ష్మి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.ఆయన వెంట ఎంపీటీసీ రమావత్ నర్సింహా,వాడిత్య బాలు,తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర బిజెపి ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధిగా కొండ్రు పురుషోత్తం



అబ్దుల్లాపూర్ మెట్, వార్త మిర్రర్: రాష్ట్ర బిజెపి ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధిగా కొండ్రు పురుషోత్తంను రాష్ట్ర ఎస్సీ అధ్యక్షులు కొండేటి శ్రీధర్ నియమించడం జరిగింది. ఈ సందర్భంగా కొండ్రు పురుషోత్తం మాట్లాడుతూ బిజెపి గెలుపే లక్ష్యంగా కష్టపడి పనిచేస్తానని, రాష్ట్రంలోని ఎస్సీ వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం చేస్తున్నటువంటి మోసాలు అన్నిటిని ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రభుత్వాన్ని ఒత్తిడి తీసుకొచ్చే విధంగా కృషి చేస్తానని పేర్కొన్నారు. నాకు అవకాశం కల్పించిన బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్ కి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి, బిజెపి రాష్ట్ర క్రమ శిక్షణ కమిటీ సభ్యులు ప్రతాప్, బిజెపి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి, బిజెపి రాష్ట్ర జిల్లా నాయకులందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



## డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపీపీ రేఖ శ్రీధర్ రెడ్డి

కొండ మల్లేపల్లి ఫిబ్రవరి 23 వార్త మిర్రర్ తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర ఆర్థిక విద్యుత్ శాఖల మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారిగా కొండమల్లేపల్లి ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి మంత్రివర్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క ని హైదరాబాద్ లోని తమ స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు దేవరకొండ గౌరవ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ ఆధ్వర్యంలో దేవరకొండ నియోజకవర్గం లోని కొండమల్లేపల్లి మండలంలో అధికారికంగా పర్యటించాలని పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో భాగంగా కొండమల్లేపల్లి మండలంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని మల్లు భట్టి విక్రమార్క దృష్టికి తెచ్చారు.జూన్ నెలలో పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో శ్రీ మల్లు భట్టి విక్రమార్క పాదయాత్ర విజయవంతంలో ఎమ్మెల్యే బాలు నాయక్ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో కీలకపాత్ర పోషించారని వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర 1000 కిలోమీటర్లు పూర్తయిన సందర్భంగా తమ సొంత వ్యవసాయ భూమిలో 1000 కిలోమీటర్ల పాదయాత్ర పైలాన్ ను ఆవిష్కరించిన విషయం గుర్తు చేశారు అనంతరం ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి ఆర్థిక విద్యుత్ శాఖ మంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క ని దేవరకొండ నియోజకవర్గంలో పర్యటించాలని తెలుపుతూ దేవరకొండ గౌరవ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ ఆధ్వర్యం లో కాంగ్రెస్ పార్టీ ముందంజలో ఉందని ఎంపిపి దంపతులు తెలిపారు..




## దేవరకొండ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో పుష్కర కుంబాభిషేకం

దేవరకొండ ఫిబ్రవరి 23 వార్తా మిర్రర్:దేవరకొండ పట్టణంలో శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో ద్వితీయ పుష్కర కుంభాభిషేకం ఈనెల 24 25 26 తేదీలలో నిర్వహిస్తున్నట్లు శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ ట్రస్టు వారు శుక్రవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మహోన్నత పుష్కర కుంభాభిషేకం కార్యక్రమం 12 సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే కార్యక్రమం అని వారు తెలిపారు. దేవరకొండ చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ పుష్కర కుంభాభిషేకానికి భక్తులు సతీసమేతంగా పాల్గొనాలని ఆలయ కమిటీ వారు తెలియజేశారు. ఈ పుష్కర కుంభాభిషేకానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ అయ్యప్ప స్వామి అనుగ్రహానికి పాత్రులు కావాలని వారు కోరారు. వివరాలకు శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ ట్రస్ట్ సభ్యులను సంప్రదించవలసిందిగా వారు తెలిపారు...



## శ్రీ అన్నపూర్ణేశ్వరి నిత్య అన్నదాన ట్రస్ట్ 4 వ వార్షికోత్సవానికి విచ్చేస్తున్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికీ స్వాగతం సుస్వాగతం

సంస్థాన్ నారాయణపూర్, ఫిబ్రవరి 23 ( వార్త మిర్రర్ ):యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలో శ్రీ అన్నపూర్ణేశ్వరి నిత్య అన్నదాన ట్రస్ట్ 4వ వార్షికోత్సవానికి విచ్చేస్తున్న మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి స్వాగతం మహ్మదాబాద్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు – నల్లబోతు సురేష్ యాదవ్.

## దేవరకొండ మున్సిపాలిటీ పరిధిలో ప్రతి ఒక్కరు నల్లాలు బిగించుకోవాలి



దేవరకొండ ఫిబ్రవరి 23 వార్త మిర్రర్ :

దేవరకొండ పట్టణంలో మున్సిపాలిటీ పరిధిలోని ఇండ్లలోకి సరఫరా మంచినీటి పైపులైనుకు నల్లాలు తప్పక బిగించుకోవాలని శుక్రవారం నాడు దేవరకొండ మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవరకొండ మున్సిపాలిటీ పరిధిలో చాలా ఇండ్లలో నల్లాలు బిగించ పోవడంతో కాలనీలో రోడ్లపై నల్లాల నీరు వృధాగా పోతుందని వారు తెలిపారు. మున్సిపాలిటీ ప్రజలు తప్పక మూడు రోజుల్లో నల్లాలు బిగించుకోవాలని, బిగించుకొని ఎడల ఆ నల్ల కలెక్షన్ ను దేవరకొండ పట్టణ మున్సిపాలిటీ అధికారులు తొలగించడం జరుగుతుందని వారు తెలిపారు..



## మునిసిపల్ కమీషనర్ ను సన్మాణించిన టీఎస్ మీసా

మిర్యాలగూడ, ఫిబ్రవరి 23:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ మునిసిపల్ కమీషనర్ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఎండి.యుసుఫ్ ను తెలంగాణ రాష్ట్ర ముస్లిం మైనారిటీ సర్వీస్ అసోసియేషన్ మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం మునిసిపల్ కార్యాలయంలో సన్మానించారు. అసోసియేషన్ బాధ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం మైనారిటీలలో పేదరిక నిర్ములనకు కృషి చేయాలని, సంఘం బలోపేతానికి సూచనలు సలహాలు ఇచ్చారు.



## సర్వేల్ 82 వ భూత్ కమిటీ అధ్యక్షుడిగా కట్కూరి లింగస్వామి గౌడ్

సంస్థాన్ నారాయణపూర్. వార్త మిర్రర్:ఫిబ్రవరి 23.నారాయణపూర్ మండల సర్వేలు గ్రామంలో82వ బూత్ కమిటీ ఎన్నుకోవడం జరిగింది.బూత్ అధ్యక్షునిగాకట్కూరి లింగస్వామి గౌడ్,ప్రధాన కార్యదర్శిగా మండలోజు బిక్షమాచారి ,ఉపాధ్యక్షుడిగా చర్ల శంకర్, కార్యదర్శి గా కట్కూరి అశోక్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో శక్తి కేంద్ర ఇంచార్జ్ భాస్కర నర్సింహా,జిల్లా కార్యవర్గ సభ్యులు నందగిరి జగత్ కుమార్, సీనియర్ నాయకులు కట్కూరి ఆంజనేయులు గౌడ్,కట్కూరి వెంకటేష్, మండలోజు పద్మాచారి, కట్కూరి లక్ష్మణ్, యాదయ్య గౌడ్, జాజుల రాజు, కట్కూరి నర్సింహా,కట్కూరి కుమార్,ఎల్లంకి రవి, నందగిరి శ్రీను, యుగేందర్ గుప్తా, వెంకటేష్, శ్రీకాంత్, లక్ష్మణ్ చారి, శేఖర్ చారి, శేఖర్, కట్కూరి జనార్దన్,ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు



## వాలంటీర్లకు పండ్లు, నీరు పంపిణీ

మందమర్రి ఫిబ్రవరి 23: వార్త మిర్రర్ ప్రతినిధి

పట్టణంలోని ఆర్కే 1ఏ గని సమీపంలో సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మక్క సారలమ్మ జాతరలో సేవలందిస్తున్న వాలంటీర్లకు, విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ మంచిర్యాల గౌతమి అధ్యక్షుడు భీమ మల్లేష్ ఆధ్వర్యంలో శుక్రవారం సుమారు 100 మందికి పండ్లు, వాటర్ బాటిల్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా క్లబ్ జిల్లా యూత్,స్పోర్ట్స్ కోఆర్డినేటర్,జాతీయ సేవా పథకం జిల్లా కన్వీనర్ ఊదారి చంద్రమోహన్ గౌడ్ మాట్లాడుతూ, గత మూడు రోజులుగా వాలంటీర్లు, విద్యార్థులు ఎంతో శ్రమకోర్చి, జాతర వచ్చే భక్తులకు సేవలు అందిస్తున్నారని వారి సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు అనిల్ రావు, మోహన్ కృష్ణ లు పాల్గొన్నారు.

# గ్రామీణ పేదలకు వంధ్యత్వ చికిత్సలను అందుబాటులోకి తీసుకురావాలి .... గవర్నర్ తమిళి సై సౌందర్ రాజన్

## తార్నాక ఐఐసిటిలో జరిగిన ఐఎస్ఎస్ఆర్ఎఫ్ సదస్సులో గవర్నర్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 23.... గ్రామీణ పేద ప్రజల సంతానోత్పత్తికి వంధ్యత్వ నివారణ చికిత్స కోసం ఐఎస్ఎస్ఆర్ఎఫ్-2024 వార్షికోత్సవ ప్రారంభోత్సవంలో గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ప్రసంగించారు. వంధత్వ చికిత్స ఇప్పుడు చాలా తక్కువ ఖర్చుతో అందుబాటులోకి వచ్చిందని, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని రాష్ట్ర గవర్నర్ సౌందరరాజన్ అన్నారు.శుక్రవారం పునరుత్పత్తి ఆరోగ్య శాస్త్రం మరియు ఇండియన్ సొసైటీ ఫర్ ది స్టడీ ఆఫ్ రీప్రొడక్షన్ అండ్ ఫెర్టిలిటీపై అంతర్జాతీయ కాన్ఫరెన్స్ 34వ వార్షిక సదస్సులో డాక్టర్ సౌందర రాజన్ ప్రసంగించారు. ప్రొఫెసర్ ఎన్కె లోహియా ప్రెసిడెంట్ ఐఎస్ఎస్ఆర్ఎఫ్, డాక్టర్ రోయా రోజాటి ఆర్గనైజింగ్ సెక్రటరీ, పద్మశ్రీ ప్రొఫెసర్ బలరామ్ భార్గవ చీఫ్ ఆఫ్ కార్డియోథొరాసిక్ సెంటర్ ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్, ప్రొఫెసర్ జికె తల్వార్, ప్రొఫెసర్ కల్నల్ పంకజ్ తల్వార్ విఎస్ఎం మరియు డాక్టర్ నందిత పాల్గొన్నారు. స్వతహాగా గైనకాలజిస్ట్ అయిన రాష్ట్ర గవర్నర్, వంధ్యత్వానికి చికిత్స చేయడం ఆరోగ్యం కంటే కుటుంబ భావాలకు సంబంధించినదని, దానిని మనం చాలా క్లిష్టంగా ఎదుర్కోవలసి ఉంటుందని ఆసక్తికరమైన ఇంకా భావోద్వేగ ప్రసంగంలో చెప్పారు. కుటుంబ ఐక్యత చాలా ముఖ్యం. ఆయుష్, అల్లోపతి ఔషధాల సమ్మేళనంతో సత్ఫలితాలు ఇస్తున్నారని ప్రధాని మోదీని కొనియాడారు. యోగా వల్ల చాలా సందర్భాల్లో నార్మల్ డెలివరీ సాధ్యమవుతుందన్నారు. భారతదేశంలో కోవిడ్ వ్యాక్సిన్ అభివృద్ధిలో ముఖ్యమైన పాత్ర పోషించిన ప్రొఫెసర్ బలరామ్ భార్గవ కృషికి డాక్టర్ సౌందర రాజన్ కొనియాడారు. అతని దూరదృష్టి మరియు మార్గదర్శక సూత్రాలు భారతదేశం కోవిడ్-19ని అధిగమించడంలో సహాయపడ్డాయన్నారు. భారతదేశం ఈ వ్యాక్సిన్ని ఎంతో మంది ప్రజల ప్రాణాలను కాపాడడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. గవర్నర్ డాక్టర్ రోయా



రోజాటి కృషి మరియు సేవలను ప్రశంసించారు. మరియు ఐ ఎస్ఎస్ఆర్ఎఫ్-2024ను నిర్వహించినందుకు ఆయనను అభినందించారు. డాక్టర్ రోయా రోజాటి స్వాగతిస్తూ మూడు రోజుల సదస్సులో సమర్పించిన పరిశోధనా పత్రాలు సంతానలేమి చికిత్సను మెరుగుపరచడంలో దోహదపడతాయని అన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రముఖ శాస్త్రవేత్తలు, విద్యావేత్తలు, ప్రతినిధులు ఈ సదస్సులో పాల్గొంటున్నారు. అంతకుముందు, గవర్నర్ ఐ ఎస్ ఎస్ ఆర్ ఎఫ్-2024 సావనీర్ను విడుదల చేశారు. ప్రొఫెసర్ జిపి తల్వార్, ప్రొఫెసర్ బలరామ్ భార్గవ, డాక్టర్ ప్రొఫెసర్ కల్నల్ పంకజ్ తల్వార్ మరియు డాక్టర్ నందితకు కర్ణమ హయత్ అవార్డును అందజేశారు. తమ ప్రాణాలను కాపాడుకోవడంతోపాటు ఇతరుల ప్రాణాలను కాపాడాలని వైద్యులకు సూచించారు.

# హజ్రత్ అబ్బాస్ దర్గా షరీఫ్ ను సందర్శించిన మాజీ మంత్రి పుష్పలీల

## మాజీ మంత్రికి పుష్పలీలకు దర్గా కమిటీ ఘన సన్మానం

చింతపల్లి, వార్త మిర్రర్ ఫిబ్రవరి 23చింతపల్లి మండలం పీకేమల్లెపల్లి గ్రామంలో ఈనెల 21 నుండి ప్రారంభమైన హజరత్ అబ్బాస్ దర్గా షరీఫ్ ఉరుసు ఉత్సవ కార్యక్రమాలను తిలకించేందుకు విచ్చేయమని దర్గా కమిటీ నిర్వాహకులు అందించిన ఆహ్వానం మేరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి పుష్పలీల శుక్రవారం నాడు చింతపల్లి మండలంలోని పీకే మల్లెపల్లి దర్గాను ఆమె దర్శించారు. ఈ సందర్భంగా దర్గా కమిటీ నిర్వాహకులు వారిని సాదరంగా ఆహ్వానించి దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేయించారు. ఈ సందర్భంగా ఆమె దర్గా కు విచ్చేసిన భక్తులను ఉద్దేశించి మాట్లాడారు. మొట్ట మొదటిసారిగా ఈ దర్గా నిర్వాహకులు, ముత్తవల్లి మహమ్మద్ లతీఫ్ సాహెబ్ ఎంతో శ్రమపడి దర్గాను అభివృద్ధి పరిచేందుకు తన సాయి శక్తులా కృషి చేశారని, వారి లేని లోటు కనబడకుండా మీరందరూ కూడా ఓ కమిటీ ద్వారా గతంలో వారు ఏ విధంగా కార్యక్రమాలు చేపట్టారో ప్రస్తుతం మీరు కూడా దర్గా అభివృద్ధికి పాటు పడుతూ దర్గాఉత్సవ కార్యక్రమాలు చేపట్టడం చెప్పుకోదగ్గ విషయం అన్నారు. నేను మంత్రిగా ఉన్నప్పుడు, రెండు మూడు పర్యాయాలు వచ్చి ఈ దర్గాను దర్శించుకున్నానని, తదుపరి కూడా మరెన్నో సార్లు వచ్చి దర్గాలను దర్శించుకోవడం జరిగింది అన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలిగించకుండా కమిటీ నిర్వాహకులు ఇలాంటి కార్యక్రమాలు చేపటం పట్ల వారిని అభినందించారు. మునుముందు ఈ దర్గా మరింత అభివృద్ధి చెందే అవకాశం మెండుగా ఉందన్నారు. దర్గా అభివృద్ధి కోసం తనను ఎప్పుడైనా



సంప్రదించవచ్చునని అందుకు తన వంతు సహాయ సహకారాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా దర్గా కమిటీ నిర్వాహకులు వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ నిర్వాహకులు కె.వి రమేష్ రాజు, దర్గా ముత్తవల్లి మొహమ్మద్ చాంద్ పాషా, మహమ్మద్ షరీఫ్, నిరంజన్, సులేమాన్, కొత్త తిరుమలరావు, వీరితో పాటు మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు భక్తులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పీకే మల్లెపల్లి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేసిన గుత్తఅమిత్ రెడ్డి

చింతపల్లి, వార్త మిర్రర్ ఫిబ్రవరి 23 మండల పరిధిలోని పీకేమల్లెపల్లి గ్రామంలో గత రెండు రోజుల నుండి జరుగుతున్న హాజరత్ అబ్బాస్ దర్గా షరీఫ్ ఉత్సవాలకు జిల్లా నలుమూలల నుండి ముఖ్య నాయకులు నేతలు హాజరై దర్గాను దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అందులో భాగంగానే శుక్రవారం ఎమ్మెల్సీ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తనయుడు గుత్తా ఆమిత్ రెడ్డి దర్గాను దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. ఈ సందర్భంగా దర్గా కమిటీ నిర్వాహకులు వారిని సాదరంగా ఆహ్వానించి దర్గా ముత్తవల్లి మహమ్మద్ చాంద్ పాషా వారికి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేయించారు. ఈ సందర్భంగా వారు భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ హిందూ ముస్లిం ఐక్యతకు ప్రతీకగా నెలకొని ఉన్న ఈ దర్గా మునుముందు మరింత అభివృద్ధి చెందుతుందని అందుకు తమ వంతు సహాయ సహకారాలు కూడా అందజేస్తామన్నారు. ఈ దర్గా వద్ద ఎంతో ప్రశాంత వాతావరణం కనిపిస్తుందని, భక్తులు కుల మతాలకు అతీతంగా దర్గాను దర్శించుకుని మొక్కులు చెల్లించుకోవడం ఎంతో హర్షించదగ్గ విషయం అన్నారు. తన తండ్రిగారైన గుత్తా సుఖేందర్ రెడ్డి ఎమ్మెల్సీ చైర్మన్ గా నల్లగొండ పార్లమెంట్ సభ్యులుగా ఎన్నో సేవలు అందించారని ఆ విషయం జిల్లా ప్రజలందరికీ తెలుసు అన్నారు. మునుముందు వారి ఆలోచన విధానంతో తాను కూడా రాజకీయ సేవా కార్యక్రమాలలో పాల్గొని సేవలు అందించేందుకు సిద్ధంగా ముందుకు వెళ్తున్నాం అన్నారు. ఈ సందర్భంగా దర్గా నిర్వాహకులు కె వి ఎస్.రాజు దర్గా



ముత్తవల్లి మహమ్మద్ చాంద్ పాషా, మహమ్మద్ షరీఫ్, జానిమియా, సులేమాన్, జహంగీర్, వారికి ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని అందజేశారు. వీరి వెంట కురుమేడ ఎంపిటిసి కుంభం శ్వేతా శ్రీశైలం గౌడ్, పీకేమల్లపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కొప్పుల మహేందర్ గౌడ్, అబ్బయ్య, పలువురు టిఆర్ఎస్ నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## అంగన్వాడీలో చిన్నారులకు అక్షరాభ్యాసం

చింతపల్లి, వార్త మిర్రర్ ఫిబ్రవరి 23చింతపల్లి మండలం గోడకొండ్ల 1.2 అంగన్వాడీ సెంటర్ల లో అక్ష్యారాభ్యాస కార్యక్రమం శుక్రవారం నిర్వహించడం జరిగింది. సూపెర్వైసోర్ జ్ఞానేశ్వరి, ఆధ్వర్యంలో జరిగిన అక్షరాభ్యాస కార్యక్రమానికి చిన్నారులు వారి యొక్క తల్లిదండ్రులు హాజరు కాగా అక్షరాభ్యాసం చేయించారు. టీచర్లు నీలావతి, యాదమ్మ, ఆయాలు లక్ష్మమ్మ, ఎల్లమ్మ, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.



## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు ప్రారంభం

లివార్త మిర్రర్ ఇబ్రహీంపట్నం ప్రతినిధి ఫిబ్రవరి 22ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లోని మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో గురువారం నాడు ఆరుట్లలో వేణుగోపాల స్వామి జాతర సందర్భంగా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలని అన్నారు . క్రీడలు స్నేహభావం సోదరభావం పెరగడమే కాకుండా మానసికంగా శారీరకంగా ఉల్లాసాన్ని కల్గిస్తాయని ఆయన అన్నారు క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ ప్రశాంతం వాతావరణం లో నిర్వహించుకోవలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు రావుల భాష , ఎంపీటీసీ కావలి శ్రీనివాస్ నాయకులు గుడిమల్ల చంద్రయ్య ,మార సురేష్ , వెదిరే రమణారెడ్డి , ఎన్నిధుల సురేష్ ,మానిపాటి వెంకటేష్ , కంబాలపల్లి భాస్కర్ , దాసరమోని అశోక్ , వెదిరె సికిందర్ రెడ్డి, రావుల నాగరాజు, రావుల రాఘవేందర్ , నూకం రాయుడు, జీలమోని శ్రీనివాస్, చెనమోని శంకర్ , మంకు ప్రవీణ్ , మారగొని శివ , తదితరులు పాల్గొన్నారు.



## గాంధారి ఖిల్లా మైసమ్మ ప్రారంభం

మందమర్రి ఫిబ్రవరి 23: వార్త మిర్రర్ ప్రతినిధిగాంధారి ఖిల్లా మైసమ్మ జాతర శుక్రవారం దేవత మూర్తుల నదీ స్నానాల తో ఘనంగా ప్రారంభించారు. గాంధారీ ఖిల్లా మైసమ్మ జాతర లో భాగంగా మొదటరోజున సదర్ భీమన్న ఆలయం నుండి నియమనిష్టలతో గోదావరి జలల సేకరణకు కాలినడకన బయలుదేరిన రోడ్డ వంశస్తులు. పూజారులు.ఆదివాసి నాయికపోడ్ సేవా సంఘం నాయకులు పవిత్ర గోదావరి తీరానికి తరలి వెళ్లారు.ఈ కార్యక్రమంలో నాయిక పోడ్ సేవా సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షులు పెద్ది భార్గవ్,వైస్ ఎంపిపి రాజ్ కుమార్,అలయ కమిటి చైర్మన్ రోడ్డ రమేశ్ లు పాల్గొన్నారు



## జాతరకు పోటెత్తిన భక్తులు సమ్మక్క సారలమ్మ లకు మొక్కులు సమర్పణ


### నేడు అమ్మవార్ల వనప్రవేశం

మందమర్రి ఫిబ్రవరి 23: వార్త మిర్రర్ ప్రతినిధి ఏరియాలోని ఆర్కే 1ఏ గని పై సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మక్క సారలమ్మ జాతరకు భక్తులు పోటెత్తారు. అమ్మవార్లకు మొక్కలు సమర్పించేందుకు ఉదయం నుండే భక్తులు బారులు తీరారు.పట్టణం, రామ కృష్ణాపూర్, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో అమ్మవార్లను దర్శించుకొని, మొక్కులు చెల్లించుకున్నారు.జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు సింగరేణి ఏరియా యాజమాన్యం అన్ని ఏర్పాట్లు చేసింది. శనివారం అమ్మవార్ల వన ప్రవేశంతో జాతర ముగుస్తుంది. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ యంత్రాంగం గట్టి బందోబస్తు నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమంలో సమ్మక్క, సారలమ్మ పూజారి దూలం కనకయ్య గౌడ్, సింగరేణి అధికారులు, యూనియన్ నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



## మీరు ఇందులో డిపాజిట్ చేస్తున్నారా మార్చి 31లోగా డిపాజిట్ చేయకుంటే జరిమానా

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2023-24కి సంబంధించి మీ పన్ను చెల్లించడానికి మీరు కొత్త పన్ను విధానాన్ని ఎంచుకునే అవకాశం ఉంది. అటువంటి పరిస్థితిలో మీరు గత ఆర్థిక సంవత్సరం వరకు పాత పన్ను విధానంలో పన్ను చెల్లించడంతో పాటు చిన్న పొదుపు పథకాలలో పెట్టుబడి పెడితే, ప్రతి సంవత్సరం మాదిరిగానే మీరు పీపీఎఫ్, సుకన్య సమృద్ధి యోజన, ఎన్పీఎస్ వంటి పొదుపు పథకాల్లోపెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది..మీరు పీపీఎఫ్ (%ఱూఖీ%) ఈకౌంట్ లేదా సుకన్య సమృద్ధి యోజన (%ూూ%), నేషనల్ పెన్షన్ సిస్టమ్ (%చీూూ%) ద్వారా డబ్బు పెట్టుబడి పెట్టినట్లయితే, ఈ వార్త మీకు ఉపయోగకరంగా ఉంటుంది. చిన్న పొదుపు పథకాల కింద మీరు ప్రతి ఆర్థిక సంవత్సరంలో మీ ఖాతాలో కనీస మొత్తాన్ని డిపాజిట్ చేయాలి. ఖాతాను యాక్టివ్గా ఉంచడానికి మినిమమ్ బ్యాలెన్స్ మెయింటెయిన్ చేయడం అవసరం. ఖాతాదారుడు ప్రతి సంవత్సరం కనీస మొత్తాన్ని డిపాజిట్ చేయడంలో విఫలమైతే ఖాతా స్తంభింపజేయవచ్చు. ఇది కాకుండా ఖాతాదారుకు జరిమానా కూడా విధించవచ్చు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి పీపీఎఫ్, ఎన్పీఎస్, సుకన్య సమృద్ధి ఖాతాలో కనీస మొత్తాన్ని డిపాజిట్ చేయడానికి చివరి తేదీ ఈ ఏడాది మార్చి 31. వరకు. 2023 బడ్జెట్లో ప్రభుత్వం కొత్త పన్ను విధానాన్ని మరింత ఆకర్షణీయంగా మార్చింది. ఏప్రిల్ 1, 2023 నుండి కొత్త పన్ను విధానంలో ఆదాయపు పన్ను స్లాబ్ మార్చింది. అలాగే ఒక ఆర్థిక సంవత్సరంలో ప్రాథమిక మినహాయింపు పరిమితిని రూ. 2.5 లక్షల నుండి రూ. 3 లక్షలకు పెంచారు. ఇది కాకుండా కొత్త పన్ను విధానంలో స్టాండర్డ్ డిడక్షన్ కూడా అందుబాటులో ఉంది. దీని కింద రూ.7 లక్షల వరకు ఆదాయంపై ఎలాంటి పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు.కనీస మొత్తాన్ని డిపాజిట్ చేయనందుకు జరిమానా విధించవచ్చు:అటువంటి పరిస్థితిలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2023-24కి సంబంధించి మీ పన్ను చెల్లించడానికి మీరు కొత్త పన్ను విధానాన్ని ఎంచుకునే అవకాశం ఉంది. అటువంటి పరిస్థితిలో మీరు గత ఆర్థిక సంవత్సరం వరకు పాత పన్ను విధానంలో పన్ను చెల్లించడంతో పాటు చిన్న పొదుపు పథకాలలో పెట్టుబడి పెడితే, ప్రతి సంవత్సరం మాదిరిగానే మీరు పీపీఎఫ్, సుకన్య సమృద్ధి యోజన, ఎన్పీఎస్ వంటి పొదుపు పథకాల్లోపెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది. మీరు కొత్త పన్ను విధానాన్ని ఎంచుకున్నప్పటికీ, ఈ పొదుపు పథకాలలో పెట్టుబడులపై పన్ను మినహాయింపు ప్రయోజనం పొందలేరు. అలాగే ఈ ఖాతాలన్నింటిలో కనీస మొత్తాన్ని డిపాజిట్ చేయనందుకు జరిమానా కూడా విధించవచ్చు.వివాహం లేకుండా కూడా ప్రసూతి సెలవు పొందవచ్చా? నిబంధనలు ఏమిటి?పీపీఎఫ్లో డిపాజిట్ చేయడానికి ఎంత డబ్బు అవసరం?: పీపీఎఫ్ రూల్స్ 2019 ప్రకారం.. ప్రతి ఆర్థిక సంవత్సరం పీపీఎఫ్ ఖాతాలో కనీసం రూ. 500 డిపాజిట్ చేయాలి. కనీస మొత్తం డిపాజిట్ చేయకపోతే పీపీఎఫ్ ఖాతా నిష్క్రియం అవుతుంది. పీపీఎఫ్ ఖాతా నిష్క్రియంగా ఉన్నప్పుడు లోన్, ఉపసంహరణ సౌకర్యాలు అందుబాటులో ఉండవు. మీరు మెచ్యూరిటీకి ముందు నిలిచిపోయిన ఖాతాను పునరుద్ధరించవచ్చు. ఖాతా డిఫాల్ట్ అయితే ప్రతి సంవత్సరం రూ.50 రుసుము వసూలు చేయబడుతుంది. డిఫాల్ట్ రుసుము కాకుండా డిపాజిటర్ ప్రతి సంవత్సరం కనీసం రూ. 500 డిపాజిట్ చేయాల్సి ఉంటుంది.సుకన్య సమృద్ధి యోజన: ఆడపిల్లల కోసం పొదుపు చేయాలనుకునే వారికి పన్ను ఆదా చేసే పెట్టుబడి ఎంపిక సుకన్య సమృద్ధి యోజన పథకం. ఈ పథకం నిబంధనల ప్రకారం, ఖాతాదారులు ప్రతి ఆర్థిక సంవత్సరంలో కనీసం రూ. 250 డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. ఆర్థిక సంవత్సరంలో కనీసం రూ. 250 ఖాతాలో జమ చేయకపోతే సుకన్య ఖాతా డిఫాల్ట్ ఖాతాగా పరిగణిస్తారు. పథకం నియమాలు మెచ్యూరిటీకి ముందు ఎప్పుడైనా ఏదైనా డిఫాల్ట్ ఖాతాను పునరుద్ధరించడానికి అనుమతిస్తాయి. ఖాతాను పునరుద్ధరించడానికి, ప్రతి డిఫాల్ట్ సంవత్సరానికి రూ.50 పెనాల్టీ చెల్లించాలి.ఎన్పీఎస్: కొంతమంది పన్ను చెల్లింపుదారులు ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80 అదనంగా రూ. 50,000 పెట్టుబడి పెట్టడం ద్వారా పన్ను ఆదా చేయడానికి నేషనల్ పెన్షన్ సిస్టమ్ (ఎన్పీఎస్) ఖాతాను తెరుస్తారు. సెక్షన్ 80%జ% ప్రకారం.. రూ. 50,000 పెట్టుబడి పరిమితి రూ. 1.5 లక్షల కంటే ఎక్కువగా అనుమతి ఉంటుంది. ఎన్పీఎస్ నిబంధనల ప్రకారం ప్రతి ఆర్థిక సంవత్సరంలో ఏ వ్యక్తి అయినా కనీసం రూ.1,000 డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. అయితే మీ ఖాతా ఇన్యాక్టివ్గా ఉంటే రూ. 500 డిపాజిట్ చేయడం ద్వారా దాన్ని యాక్టివేట్ చేసుకోవచ్చు. అయితే ఇక్కడ గుర్తుంచుకోవాల్సిన విషయం ఏమిటంటే మీరు ఒక ఆర్థిక సంవత్సరంలో కనీసం రూ. 1000 డిపాజిట్ చేయాల్సి ఉంటుంది.




## మరో 10 దేశాల్లో యూపీఐ సేవలు.. చెల్లింపులు ఎలా చేయాలంటే

యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్ఫేస్ (%ఖూ×%) భారతదేశంలో ఆన్లైన్ లావాదేవీలను చాలా సులభతరం చేసింది. మీరు ఈ సేవను దేశంలోనే కాకుండా విదేశాలలో కూడా ఉపయోగించవచ్చు. ఈ సేవ ఇప్పటికే శ్రీలంక, మారిషస్, భూటాన్, ఒమన్, నేపాల్, ఫ్రాన్స్ మరియు %ఖూూజు%లలో అమలులో ఉంది. ఇప్పుడు ఈ జాబితాలో మరో 10 కొత్త దేశాలు చేరాయి. వీటిలో మలేషియా, సింగపూర్, ఫిలిప్పీన్స్, దక్షిణ కొరియా వంటి దేశాలు ఉన్నాయి. ఇక్కడ పెద్ద .యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్ఫేస్ (%ఖూ×%) భారతదేశంలో ఆన్లైన్ లావాదేవీలను చాలా సులభతరం చేసింది. మీరు ఈ సేవను దేశంలోనే కాకుండా విదేశాలలో కూడా ఉపయోగించవచ్చు. ఈ సేవ ఇప్పటికే శ్రీలంక, మారిషస్, భూటాన్, ఒమన్, నేపాల్, ఫ్రాన్స్ మరియు అమలులో ఉంది. ఇప్పుడు ఈ జాబితాలో మరో 10 కొత్త దేశాలు చేరాయి. వీటిలో మలేషియా, సింగపూర్, ఫిలిప్పీన్స్, దక్షిణ కొరియా వంటి దేశాలు ఉన్నాయి. ఇక్కడ పెద్ద సంఖ్యలో భారతీయ పర్యాటకులు సందర్శిస్తారు. మీరు ఈ దేశాలకు వెళ్లినట్లయితే మీరు ఇక్కడ యూపీఐ చెల్లింపులు చేయవచ్చు.మీరు స్థానిక కరెన్సీకి భారతీయ కరెన్సీని మార్చుకోవడం గురించి పెద్దగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. మీరు యూపీఐ ద్వారా నేరుగా ఈ దేశాల్లో చెల్లింపు చేయగలుగుతారు. యూపీఐ ద్వారా చెల్లింపు చేయడానికి, మీరు యూపీఐ యాప్లను ఉపయోగించాల్సి ఉంటుంది. మీరు యూపీఐ అంతర్జాతీయ సేవను ఎలా ప్రారంభించవచ్చో తెలుసుకుందాం. అంతర్జాతీయ పర్యటనకు వెళ్లే ముందు యూపీఐని యాక్టివేట్ చేయడానికి ఈ దశలను అనుసరించండి. వినియోగదారులు ఇలా యాక్టివేట్ చేసుకోవాలిఇవి కూడా చదవండివివాహం లేకుండా కూడా ప్రసూతి సెలవు పొందవచ్చా? నిబంధనలు ఏమిటి?యూపీఐ యాప్ను తెరిచి, మీ ప్రొఫైల్పై క్లిక్ చేయండి.చెల్లింపు సెట్టింగ్ల విభాగంలో యూపీఐ ఇంటర్నేషనల్ని ఎంచుకోండి.మీరు అంతర్జాతీయ చెల్లింపు కోసం ఉపయోగించాలనుకుంటున్న బ్యాంక్ ఖాతా పక్కన ఉన్న యాక్టివేట్ బటన్పై క్లిక్ చేయండి.నిర్ధారించడానికి యూపీఐ పిన్ని నమోదు చేయండి. యూపీఐ అంతర్జాతీయ చెల్లింపు ప్రాసెస్ చేయబడుతుంది.గూగుల్ పే యాప్ని తెరిచి, %ఖ=% కోడ్ని స్కాన్ చేయండి.అంతర్జాతీయ వ్యాపారి %ఖ=% కోడ్ని స్కాన్ చేయండి.విదేశీ కరెన్సీలో చెల్లింపు మొత్తాన్ని నమోదు చేయండి.మీరు అంతర్జాతీయ చెల్లింపు కోసం ఉపయోగించాలనుకుంటున్న బ్యాంక్ ఖాతాను ఎంచుకోండి.'యూపీఐ ఇంటర్నేషనల్'ని యాక్టివేట్ చేయడానికి స్క్రీన్ కనిపిస్తుంది.

# కశ్మీర్‌లో సీట్ల సర్దుబాటు: ఒమర్ అబ్దుల్లాతో చర్చించనున్న కాంగ్రెస్

లోక్‌సభ ఎన్నికల్లో ప్రతిపక్ష ఇండియా కూటమితో పొత్తు లేకుండా తమ పార్టీ ఒంటరిగానే పోటీ చేస్తుందని ఇటీవల జమ్మూకశ్మీర్‌కు చెందిన నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ.. నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీకి మూడు స్థానాల్లో పోటీకి అవకాశం ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీ 3-3 సీట్ల పంపకం ఫార్ములాను ప్రతిపాదించింది. అయితే ఈ విషయంపై ఈరోజు (శుక్రవారం) నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ ఉపాధ్యక్షుడు ఒమర్ అబ్దుల్లాతో చర్చలు జరపనున్నట్లు సమాచారం. కాంగ్రెస్ ప్రతిపాదనకు నేషనల్ కాన్ఫరెన్స్ అంగీకరిస్తే.. మెహబూబా ముఫ్తికి చెందిన పీడీపీ పార్టీకి పొత్తులో చోటు దక్కే అవకాశం లేదని తెలుస్తోంది. పీడీపీ కూడా ఇండియా కూటమిలో భాగస్వామ్య పక్షం కావటం గమనార్హం. అయితే ఫిబ్రవరి 15న ఫరూక్ అబ్దుల్లా తాము లోక్‌సభ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే ఆయన ప్రకటన అనంతరం.. నేషనల్ కాన్ఫరెన్స్ ఉపాధ్యక్షుడు ఒమర్ అబ్దుల్లా మాత్రం తమ పార్టీ ఇండియా కూటమితో పొత్తుకు కట్టుబడి ఉందని తెలిపారు. జమ్మూలో రెండు, లడఖ్‌లో ఒక స్థానంలో తమ పార్టీ పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు కూడా చెప్పారు. ఇక మరోవైపు పీడీపీ ఇండియా కూటమి నుంచి వైదొలిగి తన పార్టీ కూడా ఒంటరిగా బరిలోకి దిగుతుందని వార్తలు వచ్చాయి.



వాటిపై ఆమె స్పందిస్తూ.. తాను ఇండియా కూటమితోనే ఉంటానని స్పష్టం చేశారు.

# 'రాహుల్ గాంధీని కలవాలంటే 10కేజీలు తగ్గమని అవమానించారు'

ముంబై: మహారాష్ట్ర మాజీ కాంగ్రెస్ నేత బాబా సిద్ధిక్ కుమారుడు ఎమ్మెల్యే జీషన్ సిద్ధిక్‌ను ముంబై యూత్ కాంగ్రెస్ చీఫ్ పదవి నుంచి కాంగ్రెస్ పార్టీ తొలగించింది. ఇటీవల జీషన్ సిద్ధిక్ తండ్రి బాబా సిద్ధిక్ కాంగ్రెస్ రాజీనామా చేయటంతో యూత్ కాంగ్రెస్ చీఫ్ పదవి నుంచి జీషన్‌ను తెలగించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో జీషన్ సిద్ధిక్ గురువారం కాంగ్రెస్ పార్టీపై విమర్శలు గుప్పించారు. ఇక.. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ యాత్ర సందర్భంగా ఆయన ఎదుర్కొన్న చేదు అనుభవాలు పంచుకున్నారు. 'కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నాకు తండ్రి సమానుడు. రాహుల్ గాంధీ గొప్ప నేత. కానీ రాహుల్ గాంధీ టీం కాంగ్రెస్‌కు చాలా ప్రమాదకరం. రాహుల్ గాంధీ టీం ప్రత్యర్థి పార్టీలా వ్యహరింస్తోంది' అని తెలిపారు. 'భారత్ జోడో యాత్ర సందర్భంగా నేను రాహుల్ గాంధీ కలవాలనుకున్నా. యాత్రలో నడుస్తున్న సమయంలో నా దగ్గరకు రాహుల్ గాంధీ టీంలోని ఓ వ్యక్తి వచ్చి పదికేజీల బరువు తగ్గమని అన్నాడు. అలా అయితే తాను నన్ను రాహుల్ గాంధీతో కలవడానికి అవకాశం కల్పిస్తానని అన్నారు. దీంతో నేను తీవ్రంగా స్పదించాను. నేను మీ ఎమ్మెల్యేను, ముంబై కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడిని, నన్ను బాడీ షేమింగ్ చేస్తారా?' అని సదరు వ్యక్తికి బదులు ఇచ్చినట్లు తెలిపారు. 'రాహుల్ గాంధీ టీం.. కాంగ్రెస్ పార్టీని నాశనం చేస్తోంది. రాహుల్ టీం చాలా పొగరుతో ప్రవర్తిస్తోంది. నేను గత వారమే చెప్పాను. నేను కాంగ్రెస్ పార్టీతోనే ఉంటానని. కానీ, ఇప్పుడు నేను కాంగ్రెస్ పార్టీలో ఉండలేను. ఎందుకంటే కాంగ్రెస్ పార్టీలో మైనార్టీలకు ఆదరణ, రక్షణ లేదు. కాబట్టి మైనార్టీలకు పలు



అవకాశాలు బహిరంగంగా ఉన్నాయి' అని జీషన్ సిద్ధిక్ అన్నారు. మరోవైపు.. అజిత్ పవార్ చాలా గొప్ప సెక్యూలర్ నేత అని జీషన్ సిద్ధిక్ వ్యాఖ్యలు చేయటంతో ఆయన త్వరలో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి.. అజిత్ పవార్ ఎన్సీపీ వర్గంలో చేరనున్నట్లు జోరుగా చర్చ జరుగుతోంది.

# రైతు సంఘాల 'బ్లాక్‌డే'.. నేడు కీలక చర్చ





ఢిల్లీ: కేంద్రం ప్రభుత్వానికి వ్యతిరేకంగా శంభు సరిహద్దుల వద్ద రైతుల ఆందోళన కొనసాగుతోంది. ఈ క్రమంలో రైతు సంఘాల నేతలు మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈరోజు మధ్యాహ్నం రెండు గంటలకు భవిష్యత్ కార్యచరణపై రైతులు చర్చించనున్నారు. ఇక, ఈనెల 26వ తేదీన అన్ని జాతీయ రహదారులపై రైతులు ట్రాక్టర్ మార్చ్ నిర్వహించనున్నారు. ఇదిలా ఉండగా.. పంబాజ్-హర్యానా సరిహద్దుల్లో ఖనౌరి వద్ద బుధవారం చోటుచేసుకున్న రైతు మరణంపై హర్యానా ముఖ్యమంత్రి, హోం మంత్రిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. రైతు మృతికి సంతాపం ప్రకటిస్తూ దేశవ్యాప్తంగా శుక్రవారం 'బ్లాక్ డే'గా పాటించాలని రైతులను కోరింది. మరోవైపు.. ఈ నెల 26వ తేదీన రైతులంతా తమ ట్రాక్టర్లతో జాతీయ రహదారులను దిగ్బంధించాలని పిలుపునిచ్చింది. అదేవిధంగా, మార్చి 14వ తేదీన ఢిల్లీలోని రామ్‌లీలా మైదాన్‌లో మహాపంచాయత్‌లో చేపట్టనున్నట్లు తెలిపింది. ఢిల్లీ చలో కార్యక్రమాన్ని సంయుక్త కిసాన్ మోర్చా(రాజకీయేతర), కిసాన్ మజ్దూర్ మోర్చా(కేఎంఎం)లు కలిసి చేపట్టగా ఎస్‌కేఎం మద్దతు మాత్రమే ఇస్తోంది. 2020-21లో వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా సుదీర్ఘంగా పోరాడిన ఎస్‌కేఎం నేతలెవరూ 'ఢిల్లీ చలో'లో పాలుపంచుకోవడం లేదు.

# మణిపూర్: ఎస్టీ జాబితా నుంచి మైతేయిల తొలగింపు

ఇంఫాల్: మణిపూర్ హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో రెండు ప్రధాన వర్గాలైన కుకీలు, మైతేయిల మధ్య ఘర్షణకు దారితీసిన తమ వివాదాస్పద ఉత్తర్వులో సవరణ చేసింది. మైతేయి వర్గాన్ని షెడ్యూల్డ్ తెగ (ఎస్టీ)ల్లో చేర్చాలంటూ కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని మణిపూర్ ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ 2023 మార్చి 27న జారీ చేసిన ఉత్తర్వులో ఒక పేరాను తొలగించింది. అప్పట్లో కోర్టు ఉత్తర్వును వ్యతిరేకిస్తూ గిరిజనులైన కుకీలు ఆందోళన ప్రారంభించారు. క్రమంగా పెద్ద ఘర్షణగా మారింది. రాష్ట్రంలో నెలల తరబడి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. రెండు వర్గాల మధ్య జరిగిన హింసాకాండలో దాదాపు 200 మంది మృతిచెందారు. వేలాది మంది నిరాశ్రయులయ్యారు. హైకోర్టు ఉత్తర్వును వెనక్కి తీసుకోవాలని కోరుతూ ఆల్ మణిపూర్ ట్రైబల్ యూనియన్ గతేడాది అక్టోబర్ అప్పీల్ దాఖలు చేసింది. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు ధర్మాసనం బుధవారం తీర్పు వెలువరించింది. వివాదాస్పద ఉత్తర్వులో రెండు తెగల మధ్య శత్రుత్వానికి కారణమైన ఒక పేరాను తొలగిస్తున్నట్లు వెల్లడించింది. . గిరిజనులను జాబితాలో చేర్చడం, మినహాయించడం అనే ప్రక్రియలను సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం చేపడుతుందని




కోర్టు పేర్కొంది. ఈ ఉత్తర్వులకు సంబంధించి గతేడాది కుకీ తెగ సుప్రీంకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. హైకోర్టు ఉత్తర్వులను సుప్రీంకోర్టు సైతం ప్రశ్నించింది. ఎస్టీ జాబితాను కోర్టులు సవరించడం, మార్పులు చేయడం కుదరదని పేర్కొంది. ఈ బాధ్యత కేంద్ర ప్రభుత్వానికి చెందినదని స్పష్టం చేసింది. మెయితీలకు రిజర్వేషన్లు ఇవ్వాలనే అంశాన్ని పరిశీలించాలని గతేడాది కేంద్ర గిరిజన శాఖకు కోర్టు ప్రతిపాదించింది. దీనిపై నాగా, కుకీ-జోమి తెగలు రిజర్వేషన్లు ఇవ్వకూడదని డిమాండ్ చేశాయి. వారికి రిజర్వేషన్లు దక్కితే అటవీ ప్రాంతాల్లో తమ నివాసాలు, ఉద్యోగాల వాటా తగ్గిపోతాయని ఆందోళనను వ్యక్తం చేశాయి. ఈ నేపథ్యంలోనే తాజాగా మణిపూర్ హైకోర్టు సింగిల్ బెంచ్ ధర్మాసనం వివాదాస్పద పేరాను తొలగిస్తూ నిర్ణయం తీసుకుంది. ఇది సుప్రీంకోర్టు నిబంధనలకు విరుద్ధమని అభిప్రాయపడింది.



# గుల్‌మార్గ్‌లో హిమపాతం

గుల్‌మార్గ్: జమ్మూకశ్మీర్‌లో ప్రముఖ పర్యాటక ప్రాంతం గుల్‌మార్గ్‌ను హిమపాతం ముంచెత్తింది. అఫర్వాత్ కొండ ఉన్న ఖిలాన్ మార్గ్ వద్ద సంభవించిన ఈ హిమపాతంలో మంచులో కూరుకుపోయి ఒక రష్యన్ పర్వతారోహకుడు ప్రాణాలు కోల్పోయాడు. హిమపాతాలకు నెలవైన నిషేధిత ఆర్మీ రిడ్జ్ ప్రాంతంలో స్థానిక గైడ్‌తో కలిసి కొందరు రష్యన్లు పర్వతారోహణకు వెళ్లినపుడు ఈ ఘటన జరిగిందని అధికారులు తెలిపారు. హిమపాతం జరిగిన వెంటనే పర్యాటక విభాగం గస్తీ, ఆర్మీ, పోలీసులు సహాయక, ముమ్మర గాలింపు చర్యలు చేపట్టి మంచులో కూరుకుపోయిన ఏడుగురిని రక్షించారు. వీరిని ఆస్పత్రిలో చేర్పించారు. మృతుడిని మాస్కోవాసి హాంటెన్‌గా గుర్తించారు.



## రష్యా- ఉక్రెయిన్ యుద్ధం.. అక్కడి భారతీయులకు కేంద్రం కీలక సూచన

న్యూఢిల్లీ: రష్యాలోని భారతీయులు రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి దూరంగా ఉండాలని కేంద్ర విదేశాంగశాఖ సూచించింది. ఈ మేరకు ఒక అడ్వైజరీని జారీ చేసింది. ఈ విషయమై శుక్రవారం విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. కొందరు భారతీయులు రష్యాలో సైనికులకు సహాయకులుగా ఉండేందుకు అంగీకరిస్తూ కాంట్రాక్టులపై తెలియక సంతకాలు చేశారని జైస్వాల్ చెప్పారు. తాము ఈ విషయమై రష్యా ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్నామన్నారు. రష్యాలో ఆర్మీ హెల్పర్లుగా పనిచేస్తున్న భారతీయులను విడుదల చేయించేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయన్నారు. కాగా, ఇప్పటికే ఎంఐఎం చీఫ్,ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ కూడా ఈ అంశాన్ని ఇప్పటికే విదేశీ వ్యవహారాల శాఖ దృష్టికి తీసుకొచ్చారు. భారత్ నుంచి మొత్తం 12 మంది యువకులు దళారుల మాటలు విని మోసపోయి రష్యాకు వెళ్లారని తెలిపారు. వీరిలో తెలంగాణ వాసులు ఇద్దరు ఉన్నట్లు తెలిపారు. మిగిలినవారు కర్ణాటక, గుజరాత్, కశ్మీర్, యూపీలకు చెందినవారన్నారు. రష్యాలో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ వీరందరినీ ఏజెంట్లు మోసం చేశారని ఆరోపించారు. బాధిత కుటుంబాలు తనకు మొరపెట్టుకోవడంతో విదేశాంగశాఖ మంత్రి జైశంకర్‌తో పాటు రష్యాలో భారత రాయబారికి కూడా లేఖలు రాశానన్నారు. ప్రభుత్వం చొరవ చూపి వారిని స్వస్థలాలకు తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు.



## మహువా మొయిత్రాకు ఢిల్లీ హైకోర్టులో ఎదురుదెబ్బ

ఢిల్లీ: తృణమూల్ కాంగ్రెస్ పార్టీ లోక్‌సభ మాజీ ఎంపీ మహువా మొయిత్రాకు ఢిల్లీ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. విదేశీ మారక ద్రవ్య నిర్వహణ చట్టం ఉల్లంఘన కేసులో మహువా.. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్( ఈడీ)పై దాఖలు చేసిన పిటిషన్‌ను శుక్రవారం ఢిల్లీ హైకోర్టు కొట్టివేసింది. ఈ కేసుకు సంబంధించి ఈడీ తనకు సంబంధించిన సమాచారాన్ని లీక్ చేస్తోందని.. దాన్ని నిరోధించాలని మహువా ఈడీకి వ్యతిరేకంగా పిటిషన్ దాఖలు చేసింది. ఆ పిటిషన్‌పై గరువారం విచారణ చేపట్టిన సింగిల్ బెంచ్ జడ్జి జస్టిస్ సుబ్రమణ్యం ప్రసాద్ తీర్పును రిజర్వులో పెట్టి నేడు(శుక్రవారం) విడుదల చేశారు. మహువా మొయిత్రి చేసిన ఆరోపణలను ఈడీ తరపు న్యాయవాది ఖండించాడు. ఈ కేసు సంబంధించి మహువా సమాచారాన్ని ప్రెస్ రిలీజ్ లేదా మీడియాకు వెల్లడించటం చేయలేదని తెలిపారు. ఇక.. విదేశీ మారక ద్రవ్య నిర్వహణ చట్టం ఉల్లంఘన కేసులో సోమవారం ఈడీ విచారణకు హాజరు కావాల్సిన మహువా మొయిత్రా హాజరుకాలేదు. విదేశీ పెట్టుబడులకు సంబంధించిన కొన్ని డాక్యుమెంట్లతో ఈడీ ప్రధాన కార్యాలయానికి ఫిబ్రవరి 19న హాజరుకావాలని ఈడీ ఇంతకుముందు ఆమెను కోరింది. అయితే... తనకు 3 వారాలు సమయం కావాలని ఈడీని ఒక లేఖలో ఆమె కోరారు. అంత గడువు ఇవ్వడానికి ఈడీ నిరాకరించిందని.. వచ్చే వారంలో తమ ముందు హాజరుకావాలని స్పష్టం చేసినట్టు తెలుస్తోంది. లోక్‌సభలో ప్రశ్నలు అడిగేందుకు పారిశ్రామికవేత్త హీరానందాని నుంచి డబ్బులు, ఖరీదైన కానుకలు తీసుకున్నారని మహువా మొయిత్రా ఆరోపణలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఈ వ్యవహారంలో మహువా మొయిత్రాపై సీబీఐ ఇప్పటికే ప్రాథమిక విచారణ జరుపుతోంది. భాజపా ఎంపీ నిషికాంత్ దుబే ఫిర్యాదు మేరకు లోక్‌పాల్ ఆదేశాలతో సీబీఐ రంగంలోకి దిగింది. మహువా అనైతిక ప్రవర్తన, సభా ధిక్కరణకు పాల్పడ్డారని పార్లమెంటు నైతిక విలువల కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా గత డిసెంబరులో మహువా లోక్‌సభ సభ్యత్వం కూడా రద్దయింది. మొయిత్రా.. తాను ఏ తప్పు చేయలేదని లోక్‌సభ సభ్యత్వ రద్దును ఖండించారు.తన బహిష్కరణ వేటుపై ఆమె సుప్రీం కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే.



## కాంగ్రెస్ చీఫ్ ఖర్గేకు జెడ్ ప్లస్ భద్రత

న్యూఢిల్లీ: కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు జెడ్-ప్లస్ కేటగిరీ భద్రత కల్పిస్తున్నట్లు గురువారం కేంద్ర హోం శాఖ ఆదేశాలిచ్చింది. ఆయన భద్రతకు ఉన్న ముప్పును పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఒక అధికారి వివరించారు. దేశంలో ఆయన ఎక్కడికెళ్లినా సీఆర్‌పీఎఫ్ జవాన్లు వెన్నంటి ఉంటారు. రానున్న ఎన్నికల వేళ ప్రధాన ప్రతిపక్ష పార్టీ అధ్యక్షుడిగా ఉన్న ఖర్గే దేశవ్యాప్తంగా పర్యటించాల్సి ఉంటుంది. అందుకే ఆయనకు భద్రతను పెంచినట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఇకపై ఆయనకు 24 గంటలపాటూ మూడు షిఫ్టుల్లో 30 మంది సీఆర్‌పీఎఫ్ కమాండోలు రక్షణ కల్పిస్తారు. దీంతోపాటు, బుల్లెట్ ప్రూఫ్ వాహనం, పైలట్, ఎస్కార్టు సమకూరుస్తారు. ప్రధాని మోదీకి అత్యంత కట్టుదిట్టమైన స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ భద్రత ఉంది. దేశంలో అధిక ముప్పు ఉన్న వారికి అందించేదే జెడ్ ప్లస్ కేటగిరీ భద్రత. ఆ తర్వాత ఎక్స్, వై కేటగిరీలుంటాయి.



# అలాంటి సినిమాలు చేయను

'డంకీ' చిత్రంతో ఇటీవల చక్కటి విజయాన్ని సొంతం చేసుకొంది పంజాబీ సుందరి తాప్సీ. ప్రస్తుతం సక్సెస్ జోష్‌లో ఉన్న ఈ భామ తన తదుపరి సినిమాల కోసం సిద్ధమవుతున్నది. ఈ నేపథ్యంలో ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో 'యానిమల్' సినిమా గురించి ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేసింది. అలాంటి కథలో తాను నటించలేనని పేర్కొంది. ఆమె మాట్లాడుతూ 'ఇతర నటీనటుల వ్యక్తిగత జీవితాల గురించి నేను మాట్లాడను. మనది ప్రజాస్వామ్య దేశం. ఎవరికి నచ్చింది వారు ఎంచుకునే స్వేచ్ఛ ఉంది. నటీనటులందరికి ప్రతిభా పాటవాలతో పాటు కొన్ని బాధ్యతలు ఉంటాయి. వాటిని గౌరవిస్తూ నేను ముందుకు సాగుతాను. వ్యక్తిగతంగా మాత్రం నేను ఆ తరహా కథల్లో నటించలేను' అని చెప్పుకొచ్చింది. రణభీర్‌కపూర్, రష్మిక మందన్న ప్రధాన పాత్రల్లో సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో రూపొందిన 'యానిమల్' చిత్రం ప్రపంచవ్యాప్తంగా భారీ వసూళ్లను సాధించింది. తండ్రీకొడుకుల అనుబంధం ప్రధానంగా న్యూఏజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకులను ఆకట్టుకుంది. అయితే కొందరు మాత్రం ఈ సినిమాపై విమర్శలు చేశారు. హింస పాలు ఎక్కువగా ఉందని, మహిళల గౌరవాన్ని తగ్గించేలా సన్నివేశాలు ఉన్నాయని విమర్శలొచ్చాయి. ఈ నేపథ్యంలో తాప్సీ చేసిన వ్యాఖ్యలు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి.



# ఈసారి ఫస్ట్ పార్టుకు మించి..

తెలుగు, తమిళ ప్రేక్షకుల్లో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న నటుడు శివకార్తికేయన్ . ఈ టాలెంటెడ్ హీరో నటించిన చిత్రం అయలాన్ . ఆర్ రవికుమార్ డైరెక్షన్‌లో తెరకెక్కిన ఈ చిత్రంలో టాలీవుడ్ భామ రకుల్ ప్రీత్ సింగ్ హీరోయిన్‌గా నటించింది. తమిళనాట పొంగళ్ కానుకగా జనవరి 12న విడుదలై బాక్సాఫీస్ వద్ద మంచి టాక్ తెచ్చుకుంది. అయలాన్ తెలుగు వెర్షన్ జనవరి 26న గ్రాండ్‌గా విడుదల కానుంది. కాగా తెలుగు రిలీజ్ డేట్ ఇంకా రాకముందే మేకర్స్ అదిరిపోయే అప్‌డేట్ అందించారు. ఈ సూపర్ హిట్ సినిమాకు సీక్వెల్ కూడా రెడీ అవుతున్నట్టు ప్రకటించారు మేకర్స్. అయలాన్ 2 ఒకే అయింది. కేజేఆర్ స్టూడియోస్, ఫాంటోమ్‌ఎఫ్ ఎక్స్ స్టూడియో సంయుక్తంగా ఈ విషయాన్ని ప్రకటించాయి. అయలాన్ సక్సెస్‌తో తాము రెండో పార్టును మీ ముందుకు తీసుకురాబోతున్నట్టు తెలియజేశారు. కోలీవుడ్ నుంచి రాబోతున్న పర్‌ఫెక్ట్ పాన్ వరల్డ్ సినిమా కావడం ఖాయమని అంటున్నారు ట్రేడ్ పండితులు. ఇండియన్ సినిమాలో మాస్టర్ లాంటి సినిమా కోసం జనవరి 18న అయలాన్ 2 కోసం అధికారికంగా ఒప్పందం చేసుకోవడం జరిగింది. రూ.50 కోట్లు ప్రత్యేకించి వీఎఫ్ఎక్స్, సీజీఐ పనుల కోసం వెచ్చించనున్నామని.. అసమానమైన విజువల్ ఎక్స్‌పీరియన్స్ అందించేలా సినిమా అందించే ప్రయత్నంలో ఉన్నామని చెబుతూ మేకర్స్ సంయుక్తంగా ఓ ప్రకటన విడుదల చేశారు. ఇప్పుడీ అనౌన్స్‌మెంట్‌తో మూవీ లవర్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు.ఈ చిత్రానికి మ్యూజిక్ సెన్సేషన్, ఆస్కార్ విన్నర్ ఏఆర్ రెహమాన్ సంగీతం అందించాడు. అయలాన్‌లో శరద్ కేల్కర్, ఇషా కొప్పికర్, భానుప్రియ, యోగి బాబు, కరుణాకరన్, బాల శరవణన్ ఇతర కీలక పాత్రలు పోషించారు. శివకార్తికేయన్ మరోవైపు రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వంలో ఓ సినిమా కూడా చేస్తున్నాడని తెలిసిందే. ఈ మూవీలో సాయిపల్లవి హీరోయిన్‌గా నటిస్తోంది. షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమాకు సంబంధించిన నయా అప్‌డేట్ రావాల్సి ఉంది.



# నో క్యాప్షన్..

టాలీవుడ్ సూపర్ స్టార్ మహేశ్‌బాబు అభిమానులకు ఇప్పుడు ఎస్ఎస్ఎంబీ 29 ఫీవర్ అందుకుంది. త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో ఎస్ఎస్ఎంబీ 28గా తెరకెక్కిన గుంటూరు కారం ప్రేక్షకుల ముందుకొచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మహేశ్‌బాబు ఫోకస్ అంతా ఇకపై ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో రాబోతున్న గ్లోబల్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్ ఎస్-ఎస్ఎంబీ 29పైనే పడ్డది. జక్కన్న, మహేశ్‌బాబు మిక్స్‌డ్ స్టిల్‌తో.. క్యాప్షన్ లేదు.. ఫొటో చాలా మాట్లాడుతుంది.. ప్రీ ప్రొడక్షన్ వర్క్ కొనసాగుతోంది.. అంటూ తాజా అప్‌డేట్ ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. ఆఫ్రికన్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్‌గా రాబోతున్న ఎస్-ఎస్ఎంబీ 29 స్క్రిప్ట్ వర్క్ పూర్తి చేశానని ఇప్పటికే రైటర్ విజయేంద్రప్రసాద్ చెప్పారని తెలిసిందే. అంతేకాదు ఈ మూవీలో పాపులర్ హాలీవుడ్ యాక్టర్ కూడా నటించే అవకాశాలున్నాయని కూడా వెల్లడించారు. ఈ చిత్రాన్ని 2026 ఉగాది కానుకగా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు ఫిలింనగర్ సర్కిల్ ఇన్‌సైడ్ టాక్. ఎంఎం కీరవాణి ఇప్పటికే మ్యూజిక్ సిట్టింగ్స్ షురూ చేశాడట. అంతేకాదు అమృతం ఫేం ఎస్ఎస్ కంచి ఈ చిత్రానికి వన్ ఆఫ్ ది స్టోరీ రైటర్‌గా వ్యవహరించనున్నాడట. అంతర్జాతీయ స్థాయిలో యాక్షన్ డ్రామా నేపథ్యంలో రాబోతున్న ఈ చిత్రంలో పాపులర్ హిందీ యాక్టర్లతోపాటు వరల్డ్‌వైడ్‌గా ఉన్న స్టార్ యాక్టర్లను తీసుకోవాలని ప్లాన్ చేస్తున్నట్టు సమాచారం. జక్కన్న కాంపౌండ్ నుంచి వస్తున్న ఈ గ్లోబల్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్ కోసం రామోజీఫిలిం సిటీలో ఏకంగా రూ.100 కోట్ల ఖర్చుతో భారీ సెట్‌లో షూటింగ్‌కు ప్లాన్ చేస్తున్నారట. సినిమాలో ఎక్కువభాగం ఈ సెట్‌లోనే షూటింగ్ జరుగనుండగా.. మిగిలిన భాగాన్ని ఆఫ్రికా, యూరప్‌లో ప్లాన్ చేస్తున్నట్టు సమాచారం. ఎస్ఎస్ఎంబీ 29కు సంబంధించిన రానున్న రోజుల్లో ఇక బ్యాక్ టు బ్యాక్ అప్‌డేట్స్ అభిమానులను ఫుల్ ఖుషీ చేయబోతున్నట్టు తాజా వార్తలతో అర్థమవుతోంది.



# సర్జరీ అనంతరం సైఫ్ డిశ్చార్జ్

మోకాలి శస్త్రచికిత్స అనంతరం బాలీవుడు నటుడు సైఫ్ అలీ ఖాన్ ముంబైలోని కోకిలాబెన్ ఆస్పత్రి నుంచి మంగళవారం డిశ్చార్జి అయ్యారు. సైఫ్ అలీ ఖాన్ ఆస్పత్రి నుంచి తన కారులో వెళుతూ కనిపించారు. ఇలా గాయాలవడం, సర్జరీ వంటివి తమ వృత్తిలో భాగమని అంతకుముందు సైఫ్ పేర్కొన్నారు. అద్భుతమైన శస్త్రచికిత్స నిపుణుల పర్యవేక్షణలో చికిత్స జరగడం పట్ల సంతోషంగా ఉన్నానని చెప్పుకొచ్చారు.

# ఓటీటీలోకి నెరు..

మలయాళ సూపర్ స్టార్ మోహన్‌లాల్ నటించిన 'నెరు' సైలెంట్‌గా ఓటీటీలోకి వచ్చేసింది. ప్రభాస్ 'సలార్'కి పోటీగా మలయాళంలో రిలీజైన ఈ సినిమా బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. కోర్టు రూమ్ డ్రామా చిత్రాల్లో వన్ ఆఫ్ ది బెస్ట్‌గా నిలిచింది. గత నెల 21న మలయాళంలో మాత్రమే ఈ సినిమా విడుదలైంది. అద్భుత విజయం సాధించిన ఈ మూవీ.. నెల రోజుల్లోనే ఓటీటీలోకి వచ్చేసింది. ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ అవుతోంది. తెలుగు వెర్షన్ కూడా అందుబాటులో ఉంది. దృశ్యం ఫేమ్ జీతూ జోసెఫ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో మోహన్‌లాల్ లాయర్ పాత్రలో మెప్పించారు. ఇందులో ప్రియమణి కూడా ఓ లాయర్‌గా నటించారు.



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038